తుర:. మిమ్ము పరమశివమూర్తి రావ॥ కందిమల్లయ్య పల్లెలో వెలసిన ఘనసిద్ధమూర్తి ॥రా। సుజ్ఞానవంతులు సురులు మునులు మిమ్ముచూడవస్తున్నారు. రావయ్యా పగలు రాత్రిలేక పరమయి వున్నావు భక్తవత్సలముక్త ॥రా॥ లక్షరూఢిలోన రవిసహస్రము నంప సాక్షియైయున్నావు ॥ రావ ॥ పంచభూతములను పంచాన పడవేసి మించియున్నావు. ॥రావ॥ ఈరీతిమిమ్ము గొలిచెద ఆనంద భయమున నఖిలాండమూర్తి రావయ్యా రాజయోగమునందు రంజిల్లుచున్నావు రాజశేఖరమూర్తి ॥ రావ ॥ విశ్వవంతుడవైన వీరబ్రహ్మమూర్తి వీర మహేశ్వర ।రావ॥ సమాధిలోనాను సాక్షి జ్యోతిపైన సర్వమందున్నావు ॥ రావ ॥ ఏవేళానీపాదపూజలు చేసెద యోగిసదానంద ॥రావయ్యా॥ సదయ హృదయాన సాక్షి వై యున్నావు సచ్చిదానంద ॥రావయ్యా॥

శ్రీ ర స్తు.

శ్రీగురు పోతులూరు వీరబ్రహ్మంగారికి.

చ। పరమమునీంద్ర హృత్కమల భాసిత యొక్కటివిన్న వించెదన్ పరసులు దీనిభావము ప్రసన్నమతిన్ వివరింపవయ్య నిం దతకు నవాది జాగ్రతకు దోచిన అంత్యము యేది కద్దయో పరమరహస్య సమ్మతము పల్కినవారికి నేను మ్రొక్కెదన్॥

పోతులూరి వీరబ్రహ్మంగారి వచనము.

ఇంతబలమిటు స్థలముయెవ్వరికి అలవియగును సంతత శివపదధ్యానులకే కాక ఏడుచుట్టులకోట ఏకచక్రాధీశమాయయని తెలియకను మగువగూడి చూడచూడగ రవి సోమవీథుల గలవు పండువెన్నెల కాంతి నిండిన గురుడు నలుగురు మంత్రులు నాయకులు ఏడుగురు కరణాలు ఆర్గురు ఘనముగాను నలువది యెనిమిదివదులు శ్రుతులు జెప్పెటివారు ముప్పైఅయిదుగురు

ముసద్దీలుగలరు ॥౭॥ యెనిమిదిమదకరులు ఏడువేలరథాలు పద
హారు లొట్టిపిటల్ బారుగొలువగను ఏనూరు అశ్వములు ఏవేళ
కొలువగను యేడు డెబ్బది రెండువేల కాల్బలములు ।౭౮।
పదియైదుగురుమాయా భటులు సామంతులు పదినూరు తలవరుల్
ప్రహరి దిరుగగను ప్రణవభేరిమృదంగ పంచమధ్వనులచే పగలు
రేయును మహా ప్రతిభ ఘోషిల్ల ॥౭॥ పశ్చిమద్వారంబు పద్మరా
గపుకాంతి పదినూరు స్తంబాల భారిమండపము పరమనరవై
లింగ భావసిద్ధేశ్వరము ప్రతినిష్ఠ పోతులూరి శుభకల్యాణ
గృహము ॥౭౦॥

బ్రిహ్మంగారి గోవిందపదములు.

నడివీధినాముందు నాటింతురా కొల్మి నడిమండలమందు
సాటింతురా నాసంది తెలియనట్టి బద్ధెకుక్కలబట్టి బంధించి
బాకూలకుమ్మింతురా శివగోవిందా ఏడుతిత్తులుబట్టి పూరింతురా
నేను మండలంబున మింట భేదంతురా దండైననాగురుని అండ
జేరుక పెద్దా కొండలన్నియు పిండికొట్టింతురా ॥శివ॥ కోప
మానె బొగ్గుల్ కొల్మిలో బోయించి పాపమానెయినుము బెట్టి
తిరా చాపవంటి అగ్నిచూపులో వెలిగించి దీపమంటిజ్యోతి
పట్టితిరా ॥ శివ॥ గోవిం॥ నాలుగుసంధులునాటింతురా శివనామ
ధారునిబట్టి సాధింతురా । నాణెమెరుగని జనుల భూమిపాలుచేసి
భావముందర నాటనాడింతురా ।శివగోవిందా॥ ఆరుమతములాకు
అరెండునాకొల్మి ఏడులోకములాకు వెలుగు ముందు వాడలో
నాకొల్మి జాడతెలిసియుండే నీడలేనిచోట నిలిచితిరా । శివగోవిం
దా మతము తెలియునట్టి మాయాగుంపునుబట్టి మానుమానుకు
ఏలగట్టింతురా నాడు పోతులూరి వీరవాక్యాము నామాట
మూగి నాగలనోలలాడింతురా శివగోవిందా మూఢు మొనల

కాలజ్ఞానతత్త్వములు.

మీద ఆడింతురా లోకంముగ్గురు మూర్తులాడింతురా ఖేదాము సేయకా హరిపోతులూరయ్యా ॥ వాదాముబట్టినే బల్కితిరా ॥ శివగోవిందా। ముప్పైరెండు బిరుదులందితిరా నేను మూల పైనా చోటు చెందితిరా కాలయముని బొమ్మకట్టె చెంగున దాటి నోలలాడే బ్రహ్మపంశమురా ॥శివగోవిందా॥ నాకొలిమి కాకాలా కాకొనిలోకము మూకాలవలెతిరిగి కూకాపేసుకొని పోతులూరు భీకారమునెత్తి కాకులమీదికి కదలింతురా ॥శివగోవిందా॥

పోతులూరి వీరబ్రహ్మంగారికి శిష్యుడు
దూదేకుల సిద్దప్పగారి తత్వము

అనుభవింపతీరదితడెంతటివాడైనన్ ॥ శివా తన ప్రాప్తి యిన్నకగా దీనికొకటిలేదు. హరిశ్చంద్ర మహారాజు ఆలినమ్మగ లేదా నలుడుజలములేక నలిగుమ్మలేదా పరీక్షిన్మహారాజు పాముకాటుపడలేదా హరికిరాతకు చేతులు యేటుపడలేదా ॥ అను॥ ధాతకును వ్రాతకును వ్రాతలకొట్టుపడలేదా భూతపతి భిక్షుడై భుపితిరుగలేదా మనులెల్ల మోహముల మునిగితేలగ లేదా దిననాధునిరాహు దిగమ్రింగలేదా ॥అను॥ గుణహీనుడై శశియు గురుశాపమున పోలేదా అతిభయంబున వానరేంద్రు జజలంలేదా ॥మది॥ తప్పిభీష్ముండు మరణమొందగలేదా తను శివాసిద్ధగలిగుండలేదా ॥అను॥

ఏల యీదేహము పనికిరానిదెందుకీమోహము జ్వాల మనెసంసార బంధములోనచిక్కి మూలమెఱుగని ॥ఏ। మూల బెనుగుచు మమ్మూలాము చోటులెరిగియా జనులమూటి మూటగడచి ముక్తిపతిని అండజేరి మోడివేసెడి కోడెపామును వేధుకతో ఆడించనేరని ॥ఏ॥ పంచేంద్రియములను శోధించియు

త్రుంచివయ్యలేకను చంచలము శోధించిమించి ప్రాకుమంచిదవుగా మంచివాడగురుని పంచనపొంచి ఆలించనేరని ॥ఏ॥ అష్టమదములానుయెల్లప్పుడూ దృష్టి తెలియలేకను కష్టపడక యిష్టమగుచు నిష్టలన్న సష్టమగుచు సృష్టిలోపల దివ్యలింగము నిష్టతో చూడంగలేకను ॥ఏ॥ వాడలోపలను ఏడింటిలో జోడుగూడు కొని కోటి సూర్య కాంతి వెలుగు నాటకుల నెర నమ్మికాటుకాపశులరెంటనిభయపెట్టె క్రమము తెలియనేరని ॥ ఏమి ॥ జాలమెరుగాకను మానాభిమానములోన బొరలుచును కాచినరాసి కొనజొచ్చి పోనగురిసిమేను మంచిదాను తానై సిద్ధలింగంతలచి చిన్మయ మందనేరని ॥ ఏ ॥

నన్నుకులమడిగేది న్యాయమా తనకు కానికులమేలేదు ఘనుడు తానౌను నాదుబిందుకళ నాజెమౌనాకులము వేదాంత రహస్యమున వెలసిన కులము దశవిదం అవునాదు ధరణిలో నా కులము పిపీలికాది బ్రహ్మ పీఠమౌకులమూ ॥ న । కనుజీవుల యందు కారణంబౌకులమూ కల్పవృక్షరీతి వెలసిందికులమూ ఏదేశు పవనములేకమైన దీకులమూ ప్రకటితముగ కులము ప్రణవంబు కులము ।న। జీవకోట్లకై జీవమౌనాకులము దేవుడే దేవుడని తెలిపేదినాకులము తెలియని వారలకు తెలిపేటి గురు కులము తెలిసి తెలియక సిద్ధమగు కారణమే నా కులము ।న॥

యాగంటి లక్ష్మప్పగారి వచనము.

జీవుడు తనలో దండిగ వుండగ తెలియదాయె మానవ పశువులకు సంశయముతుగక సద్గతిమేరకు సర్వము తానని తెలియవలెన్ సర్వముతానని తెలిసేటందుకు గురువుపదేశం కలుగవలెన్ గురుపుపదేశం కలిగేటందుకు నిలకడగా మది నిలుపవలెన్ నిలకడగా మది నిలిపేటందుకు విరసము విడువక

తెలియవలెన్ విరసము విడిచితె నిండు సమాధిలో నున్నత ముగ తానుండవలెన్ నున్నతముగ తానుండేటందుకు తారక మున గురితముగనవలెన్ తారకమున గురితగిలేటందుకు ఉచ్ఛ్వా సంబులు నిలుపవలెన్ ఉచ్ఛ్వాసంబులు నిలిపేటందుకు సాధక మును సాధించవలెన్ సాధకమును సాధించేటందుకు యేమరక పరిశోధించవలెన్ ఏమరకపరిశోధించేటందుకు ఏకాంతంబున చేగ వలెన్ ఏకాంతంబున చేరేటందుకు దేవుని కృపతా కలుగవలెన్ దేవుని కృపతా కలిగేటందుకు నెఱుక గలిగి తానుండవలెన్ నెరు క గలిగితే యాగంటీశుని మరుగునజేయక నుండవలెన్ మరుగు జేసుకొని మరియానందము మహిలో పొందుచునుండవలెన్ ॥జీ॥

గుణము కుదరగలందులకు వచనము

గుణమూ కుదురాదూ యేమిసేతు శ్రీరామయ్యా గుణ ముకుదురాదూ యేమిసేతు గుణముకుదురనిశునకమువలె దుర్గుణ ములదిరుగుచు కుదురుగ నిల్వను ।గుణ। పరద్రవ్యమురా పట్టె నంటది పరభామలనెడ బాయనంటది పరభోజనమునకు పైనం బంటది పరనిందకు నేబంటునంటది పొరుగిండ్లకు నేబోతనంటది తిరిగిజగడములు తెస్తానంటది వరుసదప్పనను పగవలెనంటది నిరశనదేహం నిత్యంబంటవి గురుతుగ స్వామిని మరువకుమంటే కుయ్యాబోకు నేకొరగానంటది చంచలమతి చెల్లింపనంటదీకొంచపు నరులకు గొలిచేనంటది పరోపకారము చెయ్యనంటదీ పంచలబడి యాచించెనంటది మించిపగలుసాధించెనంటది అంచిత భవమార్జించె నంటదీ అంచితముగ శ్రీ హరి యనుమంటే మించినన్ను బెదరించుచునుంటుంది ॥గుణమూ॥ చెప్పుచుమాటలు చెవి గొర వింటది తప్పుడు పనులు తగినట్టుంటది తప్పిదములునే తప్ప

టది తప్పిదములు నే తప్పనంటది తప్పునడవడిక నొప్పెద నంటది ముప్పుగతిండికి మురిసేనంటవి యెప్పుడుహరికథ తప్పక వినుమని చెప్పితె నేనది వొప్పనంటది జేజెరుగని పనిచేసె నంటదీ ॥ అంటనిపని కారాటంబంటది బూటకములు నాపుట్టిల్లం టది మోటుతనము బహుమగతనమంటది ॥ తాటకి తనమున తగినట్టంటది మటిముడివేసితే ఘనమనటంటది ॥ బాటతిప్ప పర బాటయటంటది । దాటిగహంసల నాటకుందని మాటనావెవుల నాటనంటది ॥గుణము॥

ఉదరపోషణ కొరకై వేషములన్ని ఉదరపోషణకొరకై యొగగి భక్తి కుందారవదనుడైన పాండురంగని వేడింద ॥ఉదర పోషణా॥ త్రేతాయుగంబున దేవతలందరు కోతులై రాముని కొలువు కొలిచినదెల్ల నలుడుదమయంతిని నట్టడవిలో విడిచి పొరయా ఋతుపర్ణుని పొంతజేరినదెల్ల ॥ఉద॥ దొడ్డరూపము మాని జంటయైవిరటునియింటిలో భీముడు వంటాల వండింది ॥ఉ గురువులమని శిష్యవరుల బోధించుచు పెరుమాళ్ళతళిగకు త్వరగ దెమ్మనుటెల్ల ।ఉద॥ దున్నేదిదోకేది దొరలగావేధి పన్నుల మిక్కిలిబెట్టిపంటపండిలచేది ॥ఉ। పాండవులడవులపడిగాంధారేయుల ఖండనముసగూల్చి మండలపతులైన ॥ఉ॥ వేదశాస్త్రపురాణావిద్యలు నేర్చి వినోదముగల సభల నడుమనుతిరిగేది ।ఉ॥ సలలితామంత్రానుష్టానము లొనరించి బలియుడై భూరిరక్షలు గట్టవచ్చును ॥ఉ। ధరణిలో శ్రీ వెంకటేశ్వర్లు దలచినదేసిరిసంపదలిచ్చు అలివేలుమంగమ్మ ।ఉదర॥

బుద్ధిమంతులైనవారికి నిజము నిలకడమీద తెలియును.

ఇది నిశ్చయమని పెద్దలు చెప్పుదురు.

పోతులూరు వీరబ్రహ్మంగారి వచనములు-సంపూర్ణము.

శ్రీ గురుభ్యోనమః

శ్రీ గురు అల్లాడిపల్లె వీరభద్రాయ నమః

యాగంటి లక్ష్మప్పగారి తత్త్వములు.

పరమవీరాచార్యులు అయ్యగారు నిత్యసేవానిరతులు ఆడి తప్పనివారు పలికిబొంకనివారు శివపూజాధురంధరులు సత్యవ్రతు లని పెద్దలు నిశ్చయించిరి

తత్వము; పాలలోచనవిన్నపంబూనిన్ను యేలీలపూజించు విధము నేనెరుగ శ్రీమన్మహాదేవ శివభక్తమందార శశిజూటేశ వామాంక గిరిజాధ రాకామసంహార కూట త్రైలోక్యనాధ గీర్వాణా ॥పా॥ నామజానన జనకసకల భువనాధారశరణాగత దీన రక్షకా నామనవి చేకొనవె నందివాహనరూఢ నాగభూషణలోల యమిత గుణాహారా ॥పా। మధుజలంబులనిన్ను మజ్జనము చేసెదనంటె మత్స్యములె యెంగిలోదేవా తుద ముట్టకునుమ ములతొడరి పూజింపగా తుమ్మెదలయెంగిలోదేవా పదిలముగ నావు పాలర్పించెదనంటె పసిలేగ యెంగిలోదేవా మదిలోపల శివచింత జేసెదనంటె మనసులో నొకయింత మర్మమెరుగ ॥పా॥ అంగనామణులగూడి యపగుణంబులెకాని ప్రారపన్ను మదిలోన దలచనేనెరుగా లింగసంగులగూడి లీసమైయొకనాడు జంగమార్చనచేయనేనెరుగా వెంగలురతోగూడి వృధచదువు లేకాని సంగతైనచదువు నేనెరుగా గంగాధరానిన్ను మటి మదిలోన దలచేటి ఘనమైన యిహపరాక్రమము నెరుగా॥ పా॥ పదివేలహింసలుచేసి యినుపకత్తి పరుసంబుసోకినను దేవా పదియూరువన్నెల పసిమిగల అపరంజి బంగారుగాకుండునే దేవా కొదువయెవ్వరిదన్న యినుముతో పరుసంబు హోరాగమనగం

కాలజ్ఞానతత్త్వములు.

భీరా చదువుల ధ్యానాత్మ శివచింత నొందెదవంటే దనలగా విడి దుడిరి కొరువనీకగునా ॥ధా॥ నిన్ను మెప్పించగ నేనెంతవాడను నిగమగోచరభానుతేజా నిన్నునమ్మినయట్టి నీముద్రి ధారికి నీ నిజము-సత్కృప జూపవలదా యెన్నగల అవగుణములెన్ని గల్గినగాని నన్నరయ పనిలేదు. నాకన్నతండ్రి గుణములెన్నంగ పనిలేదు. యాగంటి ఘనుడు సంజయదేవఘనతప్రభావా॥

తత్త్వము.

ఎన్నెన్ని జన్మములయందు బుట్టితినొ యిన్నిటిలో చేయ కిపుడు నీ కృపయాచు విన్నవించెదనయ్యా నిజమహాదేవా యెన్నగలనవగుణము లెంచెదరు యికనిపుడు నన్నరయ పని లేదు నాకన్నతండ్రి ॥యె॥ పంచమహాపాతకముల పట్టిపారగదోలు పంచాక్షరీమంత్రప్రాణమహిమా నెంచుకొందురు చాల నెల్ల సుర మునీవరులు పంచముఖఫాలాక్ష పంచశరశిక్ష ॥యె॥ పరుసంబు సోకి యినుము బంగారమైనక్రియ హర్షమున నీవిపుడు అతికరుణ నూ పరమేశయాగంటి పార్వతీ హృదయేశ ఇరవొంద నన్నేలు మిహపరం బొసగూ ॥యె॥ యెన్నగల నవగుణములెంచెదరె నిక యిపుడు నన్నరయపనిలేదు నాకన్నతండ్రి ।యె॥

తత్త్వము ఏటి శిలాత్రవతం బేమి సుఖమూ మాటల నిజముగ జిహ్వామదినుంచగవలదాయతనియనగుణములకు జిహ్వ బుట్టినయట్లు మదిగోర్కెలుడిగి నెమ్మదినుండవలదా ॥యే। ప్రవి మలంబైన పాపవర్జితమట్ల వివరింపబొంకులు వజీవిడువవలదా ఘపిజూడరాదనుచు భావముననున్నట్ల నవిశేషముగ పరసతి కుంఠ వలదా కొఱలేక గతివేటచే కొల్లలాడినయట్టు గరిమలింగము మీద బరిగొనగవలదా ॥ యే। రోసిపులమూత్రముల లోన బుట్టిన యట్లు ఆశపరద్రవ్యములకట్లుండవలదా॥

కాసుమీదను వాంఛకలిగినట్లె యిట్టు యీశుమీదను ధ్యాన
మట్లుండవలదా ॥యే॥

తత్త్వము

కలదె జీవన్ముక్తి కర్మాంతరంగునకు తలపశివయోగి సంధానునకెకాక తనువు ప్రాణములనవసు తగనేకముగచేసి తనువు లోపలనున్న దైవమెఱిగి తనువుగోరికలణచు తత్వసంధానము దినముశివునిదలచేటి ధీరులకెకాక పరగ శడ్గళకమల భావంబు కీలెఱిగి అరసిబిందూర్ధ్వవంబమరజేసి శిరమునవెలిగేటి చంద్రమండలసోమ కరమర్ధినర్చించు ఘనులకేగాక సలలితంబుగ హృదయ శరసీ రుహంబులలోపలబల్కు ప్రణవసంధానముననూతెలిసి యాగంటిగురుదేవునిమదిలోనకలసివర్తించేటిఘనులకేగాక ॥కల

తత్వము:-పోయేకాలము వృధాపోకనా జనులారా । యేయుపాయమునమీరు శివునెరుగుదురు ॥పో॥ కలిమిలేములచేత ఘనలోభములచేత కలహముచేత సహకారంబుచేత కులమదంబులచేత కూహకంబులచేత చలముచేతను కుబుస సుఖంబుచేత । పో ॥ వట్టియాశలచేత వైభవంబులచేత పట్టుపసలేని దుర్భామినులచేత చుట్టపోవులజేత సుఖదుఃఖములచేత గట్టయిన మోహాంధకారంబుచేత ॥పో॥ బంధుబలములచేత బహుబలంబులచేత బలువైన సంసారబంధంబుచేత తలపయాగంటి గురుతత్త్వయుక్తముచేత తెలియంగరేని సందేహంబుచేత పో।

తత్వము:- ఇదిగో భవరోగములకిల నౌషధంబు ప్రవిమలంబైన శివభక్తులకు నెల్లన్ శరణు సంగమపూర్ణ చంద్రోదయము లింగపరవశమే ఆనంద భైరవంబు చరమూర్తిపదసేవ సంజీవమేదనము సద్గురు నాదమె జ్వరాంకుశంబు ।ఇ॥ కమనీయ రుద్రాక్ష కనక సింధూరంబు అమితభసితాగ్నికుమారకంబు

విమలమైన వ్రతము లేరవిక్రమరసము రమణ పంచాక్షరిరస భూతియు ॥ఇ॥ నవతి దాసోహ నిశ్చలము చింతామణి అతిసీర శైవమే యత్రథం కష్టంబు మదిలోమ గురునీతియు మండూర యాగంటి పతిశంభుసేవయు పరమాద్భుతంబు ॥ఇ॥

తత్త్వ ము:- కలిత చిన్మయనేత్ర కమల మధ్యమునందు నిర్మలసోమ సూర్యాగ్నిమండలమునన్ • అలరు తన్మధ్య పర మాణు సూక్ష్మమౌ ద్వారకమల జగములకు ప్రకాశించె గదా అనుదినము పరమకళయై విశ్వమంతయు ప్రకాశించు ఘనతేజ మున నిష్టలింగము తానెకాదా అదిగదానిల తోయమధ్యమున కళా అదియు విద్యుల్లేఖయన నమరియుండున్ అదియు నీరవా శూకాగ్ర సూక్ష్మంబనెడియుదిత మాహోజ్యోతి ఓంకారమనగన్ తలపోయ విశ్వతః చక్షురుత మవగ కలయ విశ్వంబెల్ల కన్నన కనవలెన్ తెలిసి యిందులోన తేజ ప్రకాశమై చెలగి యాగంటి గురు శివుడుతా గాదా ॥క॥

తత్త్వ ము:- పరమ పావనమైన గురుకర పద్మశిర సం యోగ భావరిభరి చిత్ప్రకాశసంభవములందును నిరతముగ సత్కాం తి నిర్మల తర మహాను ఘనదివ్యలింగము కరతలామలకముగ కానబడియెడు భాగ్యము నాకెన్నడెన్నడుగలుగునో ఘననిరంతర సావధానము సన్నుతముగ సత్క్రియోన్నత సారమగుపనంగా సంగమెన్నడెన్నడు గలుగునో యీ ఘననిరంతర సావధానము ॥ప॥ జ్ఞానగమ్యంబైన నిత్యసుఖానుకూలత బొరలుచుండెడుసమా న లింగ నిరీక్షసంధానియైయుండి పూని బాహ్యాభ్యంతరములతోను వెలిగెడు సత్ప్రకాశ శివానుభవమానందము మదినిదలపకుండెడు భాగ్యమది నాకెన్నడెన్నడు కలుగునో యీ ఘననిరంతర సావ ధానము ॥ప॥ యెఱిగి యెరుగని యెరుకగాని

కాలజ్ఞానతత్త్వములు.

తెరవెరింగియు వరలు నిశ్చల భావరతి సర్వాత్మల నుపొ్వంగి యెరుక మరపులేటికి యెడతెరపి లేని సకలంబునందు యాగంటి నందీశు గలనెడి భాగ్యంబు నాకెన్నడు గలుగునో ఈఘన నిరంతర సావధానము సన్నుతంబగు ॥పరమ॥

తత్వము:- తెలిపి అతిశయమంత్ర దేహమేనైతె కలిగించు ఘనగుణ వికారి కాగానేలా నంపు శివలింగాంగ॥ సహితంబైతె బెలుమోహసంసార బంధమదియేల భావింప నీముప్రబ ఘవు ననుపేకాని అవిరళ భక్తి నాకలవియా దేవ ॥తె॥ అనఘ త్రివిధ ప్రసాదాహ్లాదియై యున్న మును పంచవిషయ గుణముల బొందనేలా ఘనత సుజానంబు గురుకరుణతో వడసి ననుదిప సమానరీతుల దేహిగానేల ॥తె॥ అతులపంచాక్షరీమృత సేవకుండైన సతత ప్రపంచ వాగ్జాలమ యేలాయితబుద్ధి యాగంటి యీశ మిముదలచిన కుతుకత్రివర్గగుణము లవియేలా భావింప ॥

తత్త్వము॥ పూనియిష్టలింగమూర్తి పూజసేయుప్రేమ దృష్టి • మాని ఆనంద జలధి నోలలాడుచుండగా • నేనుబల్కా తొడరి నిపుడు ప్రాణమయినని ఘనిజాని • లీనమై సుఖమెరుంగ లేనివాడనైతిగా॥ పూ॥ ఏటి పూజయేటి భక్తి యేటితలపు భావ లింగ కూట మయినచో పెరింగి కూడనేనైతికా యెరుకలెల్ల ప్రాణనాధు యెరిగిపాయ లేనిభక్తి యెరుకమరపు లేక భజన యెరుగ నేరనైతిగా॥ మరపు లేనియెరుకలింగ మందుగీదు కొలిపి నన్ను యెఱుక లేనిమఱచుమోహ మెఱుగ నేరనైతిగా ॥ పూ॥ తలచినంత యాత్మలోన వెలుగుదివ్య లింగమూర్తి కెలమిప్రాణ పదంబైన నెరవు నేరనయితికా అలరు చిన్మయ ప్రకాశుడైన యాగంటిగురునికలియపూర్ణ భావలిధినిగలయ నేరనయితిగా యేటి పూజ యేటిభక్తి తలుపు భావలింగ కూటమైనచో పెరింగి

కూడనెటన్నైతిగా ।

తత్త్వము॥ అలరు బహురంధ్రములైనమహాఘటము లోపలనున్న దీపంబు ప్రభవెలయునట్లున్ నిలిచి ఇంద్రియద్వార నికర విమకాంగమున వెలుగు ఘనలింగనజ్యోతి అదియు తాగాదా కలయ పర్యాంకాలింగ ప్రకాశంబై వెలయునింద్రియములు శివేంద్రియములాయన్ । అలమెరసి బ్రహ్మాండమున మించి సూర్యుడు తన కిరణములచేత తన్నెరింగించునట్లు అరయపిండాండ తన్మధ్యాంతరంబున చిత్కిరణముల తన్నెరుగుటేకాదా ।అల॥ తననినకలంక ముఖదర్పణంబున జూడ యెనసితనముఖము తానని తెలియునట్లు తనదు నిర్మలబుద్ధి తానెన్వయలింగ మనిక నుట యాగంటి గురుడతడెజూడరా కలయసర్వాంగ లింగ ప్రకాశంబై వెలయునింద్రియములు శివేంద్రియములాయెన్॥

తత్త్వము:— ఇనుము పరుసముసోకి కనకంబుయాగా కనకంబయినుముతా గానియట్లుగా అనలంబుసోకి ఘృతమౌను నవనీతంబు వెనుకతిరుగా ఘృతము వెన్నకానట్టున్ మునులింగ ధారియై ఘనచతుర్వేదపదవి ఘనజతుడై కర్మగారాదు మంటిచే కడవయై మరియగ్నితోకాల్చి అంటెదవు దీమంటగలయనట్లున్ స్వాతివర్షము చిప్పశంటి ముత్యంబౌను కంటిరే ముత్యంబె వుదకమవునా ఆమరపీటకరూపు భ్రమరంబునగుగాక భ్రమర కిరీటరూపమమరిగా ట్లున్ । విమలభక్తుడు యాగంటి యీశ్వరుండగుగాక భ్రమసితిరిగిన శివుడు భక్తుండుగాడు మునులింగధారియై ఘన చతుర్వేదపదవి వెనుకనేటికి మాను వెలయుబాయన్ లింగ మది సర్వపరిపూర్ణమని తెలియకా అదికాదిదికాదని వదరుటేకాక తుదిమున్ను జూడంగతోదోషులేలా అన్నియుదెలిసివదా జపలేనియోగికిని అన్నిటనుబొదలు

చును భ్రాంతులికనేలా ॥ వుడుగలిజ్ఞ సంయోగమెల్లెడల గొప్ప
డనిత్యా వందపరవశుడై వడిగసత్క్రియ మరువడిసేయుటయేగా
కనడి స్వర్గమునకొచ్చి పడియెక్కెల్లా । నరయసర్వమురోసి
నిస్సంగుడేగంటి గురులింగ స్వయభావ పరవశుండై గనిమోహ
వర్తనుడౌ కాదనక ధరషండునకుపత్ని ధారణములెల్లా ॥అన్ని॥

తత్త్వము:— అందు శివయోగ పరమానంద నిద్రకలగని
నవుడె మేల్కనియిట్లను వెలయు రథశిఖాపనిలయ మండగవేగ ॥
మెంగు నిజలింగ సుఖమేలిమగు నాలయమునాలయము నాశ్రిమ
ముచిదాకాశ బయలు విహరించు చిన్మయుడుకాదా జలధిలో
పలబుట్టి జలధిలోపలగలయు వెలయతరంగములు తిరుగాడు
నట్లు అలరు పరమశివయోగమను సముద్రంబులో నెలవెరిగి
తిరుగ కేవలముక్తి కాదాలయమునాలయము నాశ్రయ దినకరుడు
తనతేజమున దినమునడిపిన గతివివినుతాత్మడీ వివేకమూన ఘన
స్వయంజ్ఞాని ప్రకాశనిర్వాణ గతిగనుట యాగంటికరుణతోకాదా॥

తత్త్వము.

విరచింపలింగంబు వెలయత్వపదమయ్యె ॥ సర్వపదమై
పదిదత్పదంబు అరయ సంయోగమే అసిపదంబై యుండు
పరులనిదితత్వమన వాక్యంబుగాదా కలయనంగంబు లింగంబు
సంయోగమై పలుదెరంగులుబల్కు బ్రహ్మంబెకాదా సతతంబు
లింగంబు సత్తనందనుబరగు స్థితినంగమైనదే చిత్తుకాదా
పతుల సంయోగమే ఆనందమైయుండ సదసత్తు చిత్తు ఆనదం
బు గాదా కలయన అనుదినమునాదమే యచల లింగబయ్యె
నెనయగా నాబిందు వంగంబుగాదా ఘనత యా గం టి
గురు కలియు సంయోగమై దనరు నాదుబిందుకళచే తనము
కాదాకళయసంగంబు లింగంబుసంయోగమై పలుదెరంగులబలు॥

దెరంగులబల్కు॥

తత్వము:- తనుదర్పణమునందు నొనరప్రతిబింబమై తనముఖముతాను గనుగొనుచున్నయట్లు సూక్ష్మకళ నయన దర్పణంబున వెలుగు ఘనతేజ మిష్టలింగమ్మతానెకాదా నేకమే కావా అతడు నిర్మలబుద్ధియందు చిద్బ్రహ్మమైన తుల నంతర్ముఖంబదిగాంచినట్లు ॥ రతినాత్మధృష్టిని కరిమున వెలుగొందు నిజగతి పాణిలింగముదానె కాదా మేకమాత్రి విధలింగాకారము నిష్టే బలుకు సంపూర్ణ భావముననుండెడిని అలసిరాలంబు తానైన యాయాగంటి గురుకలిత స్వభావలింగము తానెకాదా ఏకమాత్రి విధలింగాకారమును వివేకమును దెలియ దానేకమే కాదా॥

తత్వము:- అరయనాలుకజిడ్డు అంటిఅంటనియట్లు పొసగ తామరనీరు బొందనట్లు గరిమభూతగచకాయ నంటనియట్లు, బురద కుమ్మర పురుగునంటనట్లు పొరలు సంసారంబు బెరయుచుండెడియోగి అరసి కోరికలందు అంటలటనట్లు అవనిపై రూపంబు లంటియంటనియట్లు దపిలి రవి నీరునంబగలయనట్లు అవని మీదను నీడ అంటిఅంటనియట్లు వివరింప తక్రంబు వెన్నంటనట్లు పొరలుసంసారంబు పర్వతగుహలందు పలుకులంటనియట్లు గర్వులను యాగంటి ఘనుడంటనట్లు పొరలుసంసారంబు బొరయు చుండెడియోగి అరసికోరికలందు అంటంటనట్లు ॥

తత్వము.

చదివినందుకు మోక్షసాధకంబేమి చదువకుండిన ఘనుడు సాధింపలేదా సకలంబు బ్రహ్మమని సాటిదప్పక శ్రుతులు ఒకచోట లేదనుచు వాదింపనేలా ప్రకటించి మూల ప్రకృతిని విడిచిన యపుడు అకళంకమగు బ్రహ్మ మపుడెనగ బడును ॥చ॥
మతిహీనులీ ధర్మమార్గంబు లివిమాని ప్రతిదినము దుర్మార్గ

భావమునను వెతనొంద సంసార వేదనలచేతిక్కి దూరమే యగ పడురాదు ॥గ॥ కరుణతోడుత హృదయ కమల మధ్యంబున పరి పూర్ణుడని శ్రుతులు బలుకగాను, గరిమతోడుత మాతృగర్భమం దుననుండి మరితల్లి నెరుగని మాత తగవాయెన్ ॥చ॥ పరమ గురుడేకాంత భావజ్ఞుడైయుండె ఫలమేమి యిహమేమి భక్తులేమి పరుడైన యాగంటి పతినమ్మి మెలగుటె కరుణ జీవన్ముక్తి కలుగుటేకాదా ॥చదివినందుకు మోక్ష॥

తత్త్వము.

ఎరిగినందుకు గురుతు యెరుకయేసాక్షి ధరకెల్ల నిజము గ దైవమేసాక్షి యెరుకను నోటిపరువులు బాటిందేకదా । గురు భక్తి మదిలోన గురిగన్నయందులకు మరిలోక భ్రమలన్ని పర చుటేసాక్షి పరమవైరాగ్యంబు పాటించినందులకు వెరవుగ విష యముల్ విడచుటేసాక్షి అతి యోగానందుడైయున్న యందు లకు ఆహార నిద్రలు నుడుగుటేసాక్షి వేదబోధానంద విదితుడై నందులకు వాదబేధములన్ని వదలుటేసాక్షి తనువులోపల తెలివి తా తెలిపినందుకు తనువుపై మోహంబు తలపని సాక్షి అనిశంబు యాగంటి హరుని గొలచినందులకు మనసులో భ్రమలన్ని మా రుటే సాక్షి॥

తత్త్వము:-పారదోలి వ్యసనములను సారమత్త గజ ములడచి వీర కంకణంబుగట్టు విజయుడెవ్వడో కొలుకొలు పర మ గురుని కొలువుసేయరే కాలకర్మజననములను కడకుజిమ్మరే॥ కాలిమడిమెమొ మూల కదలకుండ నొత్తిపట్టి మూల బంధ మూర్ధ్వగతికి మొనయెడెవ్వడో నాద పంచకంబు దెలిసి నాదుకర్ణ మందుబల్కి నాదలయము జెందునట్టి నరుడు యెవ్వడోకొలు ప్రాణాపాన వాయువులను పరగ ఐక్యంబుజేసి • పూని

కాయసిద్ధిబొందు పుణ్యుడెవడో ॥కో॥ యింటిలోన మింటినడుమ కంటిలోన కన్నుదెరచి కంటిపాపనంటె పెనగు ఘనుడెవ్వడో ॥కో॥ చూపులోన చూపుదెలిసి చూపుమనసు నొకటిజేసి చూపులోన సుఖముపొందు శూరుడెవ్వడో ॥కో॥ మాటలాడు ఆరురుచుల మేటి బ్రహ్మరంధ్రమందు మేటిమాంసమారగించి మెలగునెవ్వడో ॥కో॥ పరుగుడు యాగంటి భవ్యదివ్యలింగ మూర్తి కరుణతోడ మోక్షపదము ఘనుడుయెవ్వడో ॥కో॥ పరమగురు॥

తత్త్వము:- గండుపిల్లి లోకమెల్ల గారవించి యేలగాను కొండయెలుకలొక్క రెండు కొలువుజేసేనూ అండకొలిచ్చి చిలుకలైదు అరువుగాచు కుందగాను పందుకోతులొక్క రెండు ప్రహారి దరిగేనూ ॥ గుట్టుతేట తెలియతెలిపి గురుతుతెలియజ్ఞానులకు బట్టబైటనుండు దీనిభావమెల్లను వుప్పుచప్పుననక నొకడు పురికిమింటికెగియగాను కుప్పిగంతులేసి పాముగరచిమ్రింగెను ముప్పుతలను గొడ్డురాలి మూతి నొక్కకొడుకుబుట్టి గొప్పకొండలైదుమ్రింగి గురకబుట్టెను గుట్టు తేటతెలియ తెలివి ధువిని నోరులేని మిడుతపులిని మ్రింగననెడువార్త వివరముగా తెలిసి మేక వికావిక నవ్వెను అవిరళముగ దీని తెలియ నవిరముగా దెవ్వరికిని దవిలి యాగంటి గురుడు తానెరెండునూ గుట్టుదేటతెలిసి గురుతుదెలియను సుజ్ఞానులకును బట్టబయట నుండు దీని భావమెల్లను।

తత్త్వము:- దేవుడు తనలో దండిగనుండగ తెలియదు మానవ పశువులకు సంశయముకుగక సద్గతిమేరకు సర్వము తానని తెలియవలెనా సర్వముతానని తెలిసేటందుకు గురుపుపదేశము కలుగవలెన్ గురూపదేశం గలిగేటందుకు నిలకడగా

మది నిల్పవలెఁ నిలకడగామది నిలిపే నరనుడు విరసము విడువక తెలియవలెన్॥ విరసము విడిచితె చిత్సమాధిలో మున్నతముగ తానుండవలెఁ। ఉన్నతముగ తా నుండేటందుకు తార్కాణముగ గురితగలవలెన్ తార్కాణముగ గురి తగిలేటందుకు ఉచ్ఛ్వాసంబులు నిలుపవలెన్ ఉచ్ఛ్వాసంబులు నిలిపేటందుకు సాధకమున సాధింపవలెఁ సాధకమున సాధించేటందుకు వారక పరిశోధింపవలెఁ వారక పరిశోధించేటందుకు యేకాంతంబున జేరవలెన్ ॥ యేకాంతంబున వుండేటందుకు సంసారస్థితు లుడుగవలెన్ సంసారస్థితులుడిగేటందుకు దేవుని కృపతా గలుగవలెఁ దేవునికృపతా గలిగేటందుకు నెరుక గలిగి తానుండవలెన్ నెరుకగలిగితె యాగంటీశుల మరుగున జేరుక నుండవలెన్ మరుగు జేరుకొని మరియానందము మహిలో పొందుచు నుండవలెన్ దేవుడు తనలో దండిగ వుండగ తెలియదు మానవ పశువులకు సంశయ ముడుగక సద్గతిమేరకు సర్వముతానని తెలియవలెఁ॥

తత్త్వము॥ శరణు శరణుమనసా శివభక్తి రతుల గని చరణాబ్జములపైని శిరముపంచి॥ పండితయ్యానుదలచి ప్రభుకీర్తనము జేసి గుండయ్య కొనియాడి కోరికలరా దండిగా శంకరాదా సమయ్యాను దలచి బంగారు బసనని బాడవే మనసా ॥శ॥ కర్మములయందు దగ్గర జేరకే మనసా కర్మములు బహుజన్మ కారణములు కర్మములయందు దగరజేరకే మనసా నిర్మలజ్ఞానిపై నిలుపవే మనసా ॥శ॥ దుష్టేంద్రియములందు తూలి పారకే మనసా అష్టాంగ జపంబుపై అనువుపరచి యిష్టంబులో ప్రాణమిరవు కొలపవే మనసా ఇష్టలింగము భక్తి నిలుపవే మనసా ॥శరణు॥ పరసతిని తల్లిగా భావింపవే మనసా పరధనంబుల కాస

కాలజ్ఞాన తత్త్వములు.

పడకవే మనసా పరనిందలకు వెడలి పోరల కుండవె మనసా పరకర్మములు ఖలుకవే మనసా ॥ ౪ ॥ భవసంఘముల బాసి పరద్రవ్యములరోసి భయములన్నియుబాసి భ్రాంతులెడబాసి శివ భక్తులనుడాసి సేవలన్నియు చేసి శివభక్తిమార్గమున చెలగవే మనసా ॥ ౪ ॥ భక్తిహరి బ్రహ్మాది పరులెరుగుదురు మనసా భక్తి గురుకారుణ్య ఫలపుణ్యము భక్తితో శివునిగనిరి ప్రమదాదు లందరును భక్తిముక్తుల కరుణబడయవలెను మనసా ॥౪॥ ౬॥ అరసి భక్తులకరుణ ఆనందమును బొంది పరగబసవని కరుణ బాయకెపుడు పరమగురుడింట నతనియాత్మలో నిలిపి వరపయో జ్ఞానివై నిలుపవే మనసా ॥౪॥

తత్వము॥ ఇదియేఖేచరీముద్ర యిదినిత్యమౌను పదిల ముగ సాధింప బ్రహ్మమగపడును ॥౧॥ నలిన మనచిత్తంబు లయముజెందెటివేళ బయలులో బయలు నిర్భయలు కనబడునూ చూపు నిలిపిన యపుడు రూపంబు గనపడును చూపు రూపౌక టయితె పాపకనుబడునూ పాపమధ్యనను్న పరంజ్యోతి రూప మై దీపంబుగనబడును దివ్యపురుషులకును ॥ ౧ ॥ సత్యమనె వత్తి వరస వత్తిగను జేసి చిత్తమలరగ సమురువత్తి ముట్టిం చి చిత్తమలినంబాయె శ్రీ గురునికృపచేత ప్రత్యక్ష యాగంటి ప్రభువు తానౌనూ॥

తత్వము। రాజయోగానంద రసికుడయ్యేదెట్లు లోచూ పునకు మనసులో గాకయున్నజా నిరతంబు శివపూజ నియ మాగ్నికళలేక అరుదైన విషయంబు లది అణుగుబెట్లు గరిమ రేచక పూరకముల నేర్పులబడక పరగ ఆసన ప్రాణ పారీణు డగునా అత్యద్భుతంబైన ఆశలుడిగిన గాక సత్య మార్గంబనెడి సొజ్ఞగలదా నిత్యప్రణవఘీంకార నికరమాలింపక ప్రత్యాహార

కాలజ్ఞానతత్త్వములు.

సావధాన పారీణుడగునా ఆగమాంతము దెలియ నలవికాదెవ్వరికి నాగునాకోపాగ్ని చల్లార్పకా నాగకన్నియను దానసువు పరచినగాని యోగమార్గసమాధి యొడుగూడుటెట్లు రాజయోగమున వాక్కును మరికాయకర్మము లపహరించి యొక్కటిజేసి దనరు యాగంటిగారు తత్వంబుమరిలేక శివజ్ఞానసంగతి జేరగనదా ॥రా॥ పరిమి పీఠాచార్యులు నిత్యసేవా నిజము నిలకడమీద తెలియును అనిపెద్దలు నిశ్చయించిరి యాగంటి లక్ష్మప్ప గారి తత్వములు సంపూర్ణము.

రాగం - ఇంగ్లీషువర్ణమెట్టు.

శివపంచాక్షరి మంత్రం పరమశివయోగులకే జపసూత్రం అవిరళయోగం బందినవారికి ఆరింటమీద చిద్రూపం ॥శివ॥ అయిదు ముఖంబుల పెనగింది అయిదక్షరముల నమరింది అయిదు అయిదులు యిరువదియైదు అఖండ తేజంబీ మంత్రం ॥శివ॥ మూడుత్రోవలది సాకారం మూటినడుమను శ్రీకారం సూచేదంతయు సాకారం చూపునిలిపితే నిరాకారం ॥శివ॥ సుషుమ్నాంతమున గురుతేజం అష్టకమలమున శివపూజం వేయికమలమున మహాపూజం గురుపీఠేశుని ఘనతేజం ॥శివ॥

రాగము—నాదనామక్రియ — ఏకతాళము.

ఎంతమంచి గురుడు దొరికెనే ఓయమ్మలారా ॥ఎంత॥ ఎంతమంచి గురుడుదొరికితె అంతరంగమందునన్ను చింతలేకరుగుని పాదము చెంతజేరియుండుమనెను ॥ఎ॥ కన్నులు వీనులు మూసి గాలిరాకపోక దెలిసి పున్నమ వెన్నెలబైట కన్ను తెరచి జూడ మనెను ॥ఎ॥ పంచకోశములుబాసి పంచముద్రలన్ని రోసి

పంచవింశతి తత్త్వమావల బట్టబైట జేరమనెనె ॥ఎ॥ పరమ మహామ్మదు హుశేన్ దాసు బ్రహ్మమే నారాయణుడు ధరణిలో శివపోతులూరి దైవరాయటొక్కడనెనె ॥ఎం॥

రాగము— సౌరాష్ట్రము—చాపుతాళము

చెప్పెద గురుమహిమ తెలిసినంతట మీరు తెలుసుకొండి విప్పిచెప్పగ నేనెంతటివాడను శరణంటి నొప్పుకొండి ॥చె॥ చింత మ్రానిమీద చేమంతిపూచెను తెలుసుకొండి ఆ చేమంతిమీదను చెంగల్వపూచెను తెలుసుకొండి ॥చెప్పె॥ భూరుహమున రెండు పుట్టలుగలవయ్యా తెలుసుకొండి ఆ పుట్టలో రెండు పెనుబాము లున్నవి పట్టుకొండి ॥చె॥ పట్టుకొసినమీదను పైగా రెండు గుడ్లు తెలుసుకొండి ఆ గుడ్లమీదనొక గూబ కూర్చున్నది తెలుసుకొండి ॥చె॥ మూడుమూలలపెట్టె మూతదీసేనేర్పు నేర్చుకొండి ఆమూత దీసితె పెద్ద భూతమగుపడును తెలుసుకొండి ॥చె॥ భూతము నెత్తి పై జ్యోతియొక్కటి కలదు తెలుసుకొండి ఆజ్యోతి వీరబ్రహ్మం శివపోతులూరయ్య తెలుసుకొండి ॥చె॥ తెలిసినవారికి తేనె మామిడిపండు తెలుసుకొండి తెలియని వారికి విషముష్టిపండని తెలుసుకొండి ॥చెప్పెద॥

ముఖారిరాగము—ఏకతాళము.

ఊదేతిత్తులపైగానుండే ఉన్నది తెలియర ఓరన్నా తిత్తుల నడుమను చక్షులమీదను చీకటిగొట్టర ఓరన్నా ॥ఊ॥ చీకటిగొట్టను తోకనాలుక తీసుకలేవగ ఓరన్నా తీసుకలేపిన కాకకు పాము చిఱ్ఱినలేచుర వోరన్నా ॥ఊ॥ శంఖ చక్రముల నట్టనడుమను ఆది శేషునిలేపర వోరన్నా ఓంకారించుక యున్నదిపాము కొంకకలేపర వోరన్నా ॥ఊ॥ ఆరుచక్రముల కావల యీవల లోపల వెలుపల వోరన్నా ఆరుచక్రములు ఛేదించుక పాము

అధోముఖంబై ఒరన్నా ।ఊ॥ రెండుచక్రములు విడబడియున్నవి కుండలిలేపర ఓరన్నా రెంటికి సూత్రము మలిమట్టొకటె లేపె పోతులూరి వీరన్నా ॥ఊ॥

రాగము.—— ధన్యాసి ఏకతాళము.

చిల్లర రాళ్లకు మ్రొక్కుచునుంటే చిత్తము చెడిపోవు నొరెనొరే చిత్తమునందున చిన్మయజ్యోతిని జూచుచునుండుట సరేసరే ॥చి॥ ఒక్కప్రొద్దులని యెంచుచునుంటె ఒనరుగ జెడుడవు ఒరేఒరే ఏకమైన మా వైభవమూర్తిని జూచుచునుండుట సరేసరే ॥చి॥ నీళ్ళలో మునిగి గొణుకుచునుంటేవిలకడజెడునుర ఒరేఒరే నీళ్ళలోనుండే నిర్మలజ్యోతిని జూచుచు నుండుట సరే సరే ।చి॥ భాధగురువుల పంచనజేరితె భావముచెడునుర ఒరే ఒరే భావమందున బ్రహ్మకాంతిని చూచుచునుండుటసరేసరే చి॥ భూములు అడవులు తిరుగుచునుంటే బుద్ధులు చెడునుర ఒరేఒరే బుద్ధిలో వుండే పున్నమచంద్రుని జూచుచునుండుట సరేసరే ॥చి వీరయ్య చెప్పిన వాక్కును నమ్మితె వివరము తెలుసును ఒరే ఒరే వివరమందుండె విగ్రహమూర్తిని జూచుచు నుండుట సరేసరే ॥చిల్ల॥

రాగము——మాయామాళవి—ఆదితాళము

కాశికి పోవలెనా తీర్థము మోసుకరావలేనా కాశితీర్థము కన్నులనున్నది బేసికన్ను శివకాశిగ నున్నది ॥కాశి। అంగము లోపల కుండలి సంగము దాపునను గంగాయమునా పొంగుచు పారగ రంగుగ నడుమను లింగడుండగను ।కాశి। కోనకుపైనను తీర్థసోన గురియగాను మేఘమరచినీవు కానక తిరిగేవు లోను వెదకి శివధ్యానము జేయక ॥కాశికి॥ భావములోను జీవునితావు తెలియకాను జీవగుణంబును చిక్కువిడిచితా జీవబ్రహ్మము

తావు దెలిసితె ॥కా॥ వాసిగధరలోను కాశి నివాసుడుండగాను జే సిన పాపము బాసిపోవునని కాశికిపోదురు నివాసునినానక ॥కా॥ పొందుగ ధరలోను వీరగోవిందుడుండగాను అందమైనగురు ఈ శ్వరిపాదము అందితెకైలాసమందే యున్నది ॥కాశి॥

సౌరాష్ట్రిరాగము - ఆదితాళము.

నడిమికంటిలోన నారాయణుడున్నాడు నాతులారా మడు లా దీపము మఱి వెలుగుచున్నది మగువలారా ॥న॥ ఎడమకుడు ల నడుమ వెలుగుచున్నాడు వెలదులారా ముడిబొమల సందున మురియుచున్నాడు ముదితలారా ॥న॥ ఒడయని ముఖమందు పొడమిన వాడమ్మ వనితలారా పుడమి లోపల యీ పుణ్యుని గానరు పూబోణులారా ॥న॥ నీళ్ళకుండల నడుమ నిక్షేపమున్నది విరిబోణులారా నీళ్ళలో మునిగి తన వ్రేళ్ళు యెంచినలేదు వెల దులారా ॥న॥ వ్రేళ్లు పాచిపోలేక మతినిండిననాడు అలివేణులారా గోళ్లు పెంచుకయెంతో గొణగిననులేదు కొమ్మలారా ॥న॥ జంట నాగస్వరము లటుక యున్నాడు జాణలారా, కోటంటితామర నీరంటనట్టున్నాడు అతివలారా ॥న॥ మింటినడుమ మిధునశేషమై యున్నాడు పూబోణులారా కంటిలోపల ముక్తి కళలంటి పెనగునె కాంతలారా ॥న॥ తన్నుతా తెలిసిన ధన్యులకీ పండు తరుణులారా కన్నచోటనె వున్నదికని యనుభవించెరె కాంతలారా ॥న॥ కందిమల్లయ్యపల్లె మందిరమున నుండి కాంతలారా ఇందుధరగోవింద బ్రహ్మమైయున్నాడు లలనలారా ॥న॥ అందముగా గురు ఈశ్వరమ్మపాద మతివలారా చెందిన వారికి చేదొరకు నీపండు చెలియలారా॥

కాలజ్ఞానతత్త్వములు.

ధన్యాసి రాగము—ఆదితాళము,

యజ్ఞముచేసే సుజ్ఞానులకు వేదోక్తమువిధి తెలియరయా ఆగమసారములనే శబ్దములన్నియు మునుతా నెఱగవలెన్ ॥య॥ అగ్రజన్మమయినందుకు తనలో అగ్నినిలేపి గూర్చుండవలెఁ ముగ్గురి హితవుగ మూగజన్మములు పాలమందు శోధింపవలెఁ ॥య॥ ఊది దూది పొయ్యాదేటప్పుడు పూపిరి సమరస మెరుగ వలెఁ ॥య॥ సారంబగు సంసారధరుతై చవిలో చవిగని తిరుగ వలెన్ ॥య॥ కామక్రోధమను ఒకువునుబట్టి కర్మ ద్వారమున కట్టవలెన్ కాకోజ్వాలల ఓలలాడుచును యేలబాడుచు నుండవలెఁ ।య॥ మనోబుద్ధి చిత్తహంకారంబున మరిగిన కండలు తరుగవలెన్ సుఖుర్ని సుక్కుగా సుడిబడి కన్నుల చూపున మంటలు ప్రేల్పవలెన్ ॥య। మగ్నత్వంబున అగ్నిలొ ప్రేల్చే మనసు క్రొవ్వుపొరతీయవలెఁ సుజ్ఞానులను సుబ్రహ్మణ్యులంత సుషుప్నమందు సుత్రాంగవలెన్ ।య॥ సత్తు చిత్తు ఆనందం బని యే చవిలో చవిగని తిరుగవలెన్ ॥య॥ జాతినీతులా జరామరణములు బూతి చూషితో కొట్టవలెఁ ॥య॥ అండపిండ బ్రహ్మాండంబులు మూడుకుండలి యని తానెరుగవలెన్ అంబర వీధిని రంభ యూర్వశిదాకి వీరగురు జేరవలెన్ ॥య।

ముఖారిరాగము—ఏకతాళము.

మనో నిరంజనమైతేనూ మాటలేల మనకు మనోనిరంజన మైతే మాటలాడ నెవ్వరితోను ఊరకె కొన్నాళ్ళు వుండిన దినములు అయితే పోవలెనూ ॥మ॥ కండలు యెముకలు కాయము తోలు శివునికి తారక మాయెనయా వెతల దేహమిది సతత మని నమ్మితె ముందరగతి మనకెట్లనయా కల్లుభంగి సారాయి త్రాగి ఒళ్లుమరచిపడనేలనయా త్రాగినప్పుడెతప్పుకూసుకొనినొప్పి

పడనుమనకేలనయా ॥మ॥ తిండిపోతు ముండలకెల్లను తిరుపతి యాత్రలు యేలనయా త్రాగుపోతు ముండలకెల్లను పారమార్థిక మేలనయా ॥మ॥ హద్దుమీరి తిరిగేముండకు బుద్ధిచెప్ప మనకేల నయా గద్దరితనమున పురుషులదిట్టై గయ్యాళులజోలి మన కేల నయా ॥ టక్కు పిక్కు రెండబద్ధమాడి దినము గడుప మన కేలనయా మూడుదినంబులు బ్రతికే జీవునకు అబద్ధమాడ నేల నయా ॥మ॥ వుత్తమగురువుల పాదముబట్టితె వుత్కృమతి పోనేల నయా సత్యవాక్యమై నిత్యంబనుకొని సద్గురు భజనబు సేయర యా ॥మ॥ గురుసూత్రాకారుండైతే గురుని గురుతెరుగరయా . హరుడే శివపోతులూరి వీరబ్రహ్మము చేరరయా ॥మనో॥

ఆనందభైరవి రాగము—చాపుతాళము,

పాదసేవకుడు పాదరక్షకుడ గురుపాద రేణువునకును అర్హుడను విన్నమాత్రమున జెప్పవచ్చితిని అన్నలార మీరు తెలి యరయా ॥పా॥ అగమతంబిది యోగమతంబిది భోగమతంబిది యోగమయా ఈదరాదు సంసారభారములు యిరువుగాను పర ము వెదుకరయా ॥పా॥ తెలివిలోపల తెలివై యున్నది వేదబ్ర హ్మలై తెలియరయా మీరు వేదబ్రహ్మలై తెలియరయా . అలయుచు సొలయుచుకామయోగులై రంభకళలపై చిక్కరయా ॥పా॥ సప్తకోటి మహామంత్రములకు సారమ సారములోని చూ డరయా సారము దెలిసినవారే బ్రహ్మస్థానమందు నిలిచి యుందు రయా ॥పా॥ ఉపశ్రుతి వాక్యములుండ జూచుకొని మంత్రము మీద పలుకరయా జాతినీతులు జన్మరమణాదులు వూచివూచి జో కొట్టరయా ॥పాద॥ వీరవాక్యమిది దారబోసితే యిందుకొందరి కందరయా సంధితెలియని పంద మానవులు జారి గొర్రెలై చిక్కరయా ॥పా॥

[8] కాలజ్ఞాన తత్త్వములు.

హిందూస్థానీ రాగము - చాపుతాళము.

కనుపదగ్గరపోయి కధలకేమనసా కనుపదాటిపోతె కలుగునే సేవా ॥క॥ చెడుగుణంబుల జిక్కి చెడిపోకె మనసా చేరి సద్గురుని సేవించవే మనసా ॥క॥ ఆలుబిడ్డలనమ్మి ఆట్లాడకే మనసా ఆనందమైనయింటిలో ఆట్లాడవే మనసా ॥క॥ సంతకూట మిది సంతసించకె మనసా సాగిపొయ్యేదారి సాధించవే మనసా ॥క॥ నీవు నేను అని నిక్కకె మనసా నీలతోయదమధ్య నిలువవే మనసా ॥క॥ నీవు నేను అని నిక్కితె మనసా ముక్తికాంతనంటి ముద్దాడవే మనసా ॥క॥ మంటికుండవంటిదియిదిమతిచెడకె మనసా మహనీయ జ్యోతిని మరువకే మనసా ॥క॥ యెప్పుడో యేవేళనో యెరుగవే మనసా ఎరుకలోని యెరుక యెరుగవే మనసా ॥కన॥ వీరయ్యాదాసునిమాటవినవెఓమనసవివరమెరిగితెవింతగనుమనసా

నాదనామక్రియ రాగము — ఆటతాళము.

దరిజేర్పి కడతేర్చు దాతవైతివి మాకు భీతియేటికిరామా ఈతనేర్పిన వీరగురుడు మాతలిదండ్రి సూతనము జేసెనురామా ॥ద॥ తండ్రిగర్భములోను దాహామాహారపుయి లగిలుంటి కొన్నాళ్ల రామా ॥ మాతృగర్భము జొచ్చినది మొదలుగా బీజమాయగ కొన్నాళ్ళరామా ॥ద॥ చిప్పలో ముత్యంబు చినుకువలె కొన్నాళ్ళ చిక్కుపడి నేనుంటిరామా మలమూత్రములగుంట మాంసమెముకలతోను మాతల్లి గర్భమునరామా ॥ ద ॥ తల్లిగర్భములోను తగతొమ్మిది నెలలు దాహమేమెరుగను రామా మురికిగర్భములోను ముద్దనై కొన్నాళ్ళు తపసినయి నేనుంటిరామా ॥ద॥ తల్లి గర్భమున వెడలి ధరణిలో కొన్నాళ్ళు తపసినయి నేనుంటిరామా తెక్కవిరిగిన పక్షివలెను నేకొన్నాళ్ళు దుఃఖమేమెరుగనురామా ॥ దరి ॥ పాలువెన్నలుద్రాగి పారాడె నాబాల

కా ల జ్ఞా న త త్త్వ ము లు.

ప్రాయము కొన్నాళ్ళు రామా మలములోపొరలుచు మరికొన్ని దినములు మర్యాద నేనెరుగ రామా ॥ద॥ పదునైదుయేండ్ల పఱువనైనే బహుతులవనయి నేనుంటిరామా ॥ అదిగొ ముప్పది యేండ్ల జంటభామలకు తగిలి శంరనయి నేనుంటిరామా ॥ద॥ వన్నెవాసియు లేకవసుధలోకొన్నాళ్ళు మసకలోపడియుంటిరామా మసకనెడు సంసార మత్తుండనయినేను హింసతెలియకపోతిరామా ॥ద॥ హింసలో యీ వుపము యీసారి దొరికెను మరిహి నచే జిక్కెరామా తలిదండ్రులెందరో దెలుపతరముగాదు తారకము నెరిగితిని రామా ॥దరి॥

ముఖారి రాగము — చాపుతాళము.

ప్రపంచనడత జూటా మనపెద్దలవాక్యము బాటా ముగ్గురు మూర్తులు జూటా మూలముయెరుగుట బాటా ॥ప్ర॥ చదువు శాస్త్రములు జూటా ఒకె సద్గతి యెరుగుటబాటా ॥ప్ర॥ అన్నిటిని గొల్చుట జూటా తన ఆత్మలో యెరుగుట బాటా ॥ప్ర॥ మడి మంత్రములు జూటా మదిలో యెరుగుట బాటా ॥ప్ర॥ యెగ్గులు జేయుట జూటా రాజయోగము యెరుగుట బాటా ॥ప్రపంచ॥ కొండలు తిరుగుట జూటా శ్రీ కోటయెరుగుటబాటా ॥ ప్రపంచ॥ కాశికి పొయ్యేది జూటా మనకంటిలో యెరుగుటబాటా ॥ప్రపంచ॥ గురువులేనిదె జూటా గురు కీలకము యెరుగుటబాటా ॥ప్రపంచ॥ పరులను యెరుగుట జూటా గురుపాదము నెరుగుట బాటా ॥ప్రపంచ॥ వీరయ్యదాసునిమాటా దాదివివరము యెరుగుట బాటా ॥ప్ర॥ నమ్మినవారికి జూటా గురునమ్మిన వారికి బాటా ॥ప్రపంచ॥

ముఖారి రాగము — త్రిపుట తాళము.

ఏవూరయా మీదేవూరయా పరబ్రహ్మ నిర్యాణమే మా

వూరు ॥ఏవూ॥ కందిమల్లయ్యపల్లె మావూరు కాల కర్మల బాపు ను మావూరు ॥ఏవూ। కనుయెదుటనుండును మావూరు అట్లు కన వచ్చు కనరాదు మావూరు ।ఏ॥ ఇంటిలోపలిపుట్ట మావూరు పాములంటితె ఫలమొచ్చు మావూరు ॥ఏవూ॥ కర్మ జీవులకెల్ల మావూరు అంధకారమైయుండును మావూరు ॥ఏవూ॥ కర్మము తెగితేను మావూరు పండు వెన్నెలై యుండు మావూరు ॥ఏవూ॥ రోగాలు లేవయ్యమా వూరు నిత్యభోగాలు గలిగుండు మావూరు ॥ఏవూ॥ జంటి తేనీయపల్లె మావూరు నిత్య భోగాలు గలిగుండు మావూరు ॥ఏవూ॥ కనికానకున్నది మావూరు ముక్తి కారణమై యుండు మావూరు ॥ఏవూర॥ పాపలనడుమను మావూరు బట్ట బ యలై యుండును మావూరు ॥ఏవూర॥ శృంగారమైయుండు మా వూరు శ్రీరంగమ్మ నివసించు మావూరు ॥ఏవూర॥ తల్లి గోవిం దమ్మ మావూరు తండ్రి వీ ర బ్ర హ్మం మావూరు ॥ఏవూర

చక్రవాకరాగము - ఏకతాళము,

ఈ జన్మ మిక దుర్లభమురా ఓరి సాజన్మ సాకార సద్గు రుని గనరా ॥ఈ॥ పంచాక్షరీమంత్ర పఠన చేయరన్న పఠనచేసిన యముడు పారిపోవన్నా పారిపోతె అంబ ఫలమిచ్చునన్న ఫల ము నందినవాడు పరమగురుడన్న ॥ఈ॥ మూడారువాకిళ్ళు మూ య వలెనన్న ముక్తి వాకిట నిలిచి తలుపుదీయన్నా ।ఈ॥ తలు పు దీసితె అంబ తేజమిచ్చన్న తేజమందినవాడు తా గురుడో య న్న ॥ఈ॥ అరు నదులమీద అంబవుందన్న అంబతో దుర్గాంబ నాట్లాడునన్న ।ఈ। నాసికలోదృష్టి నడిపించుమన్న నడిపించి మరినీవు నమ్మియుండన్ననమ్మిననవరత్నములపీఠమెక్కన్నపీఠ

మెక్కిన అంబపిలుచునోయన్న పిలిచినంతట నీవు నిలుచుండుమన్న నిలిచినంతటవాడు నిజగురుడన్న జంటక్రోవులు రెండు అంటిపూదన్న అంటి పూది మేన్మరచి యుట్టైనిలువన్న మేనుమరచి ఘంటనాద మినుమన్న నాదమిని పోతులూరిని నమ్మి యుండన్నా ॥ఈ॥

నాదనామక్రియ రాగము—చాపుతాళము

ఏదిరా కులము ఓరి నాదుకులంబని నడుపరజాణా ॥ఏ॥ ఏదిరా కులము యెరుగక తిరిగేవు నాదుకులంబని నడుపరజాణా ॥ఏదు॥ నాదుబిందు పండునట్టి యించిరా కులము భేదములెంచినట్టు భ్రమయనేలా నాదుపెట్టిన తావు నాణ్యము తెలిసితె నాదమందు కులమునంటియున్నదిజాణా ॥ఏ॥ స్త్రీ పురుషులనేకులము సృష్టిలోపల రెండు రూపులై యున్నవి రూఢిగాను ఆ పరబ్రహ్మము ఆది విష్ణువు శివుడు స్త్రీపురుషులైనారు సృష్టిలోపలజాణ ॥ ఆదియైన కులము పాదుతెలియక వాదము లాడేరు వరుసతిప్పి మాధవనామము మర్మము తెలియక వాదమే కులమని నమ్మరా జాణా ॥ఏ॥ సారమైనాకులము ఓంకారమైయుండు వీరగోవిందుని కరుణతోను కారణగురుదేవు యీశ్వరికృపచేత సారమైనా కులము సాధించితిమి జాణ ॥ఏదిరా॥

ఆనందభైరవిరాగము— చాపుతాళము.

ఆనందమైన పువులు గోతామా ఆత్మా రాముని పూజచేతామా కందర్పజనకుని యిందిర శ్రీ నెపుడుబిందు పీఠమునందు పొందికైయున్నది ॥ఆ॥ భావ భావము నందు జూతామా భక్త జనుల సంతోషము జేతామా ॥ఆ॥ భావమందునగురుని దలతామా భక్తితో హరిపూజ జేతామా ॥ఆ॥ శ్రీ గురుడీతడని గొలుతామ మనచిత్తమందుపూజజేతామ ఓ మహిమనంద నీమహిమ

కాలజ్ఞాన తత్త్వములు.

దెలిసెను సామజవరదుని సతికి పూజలుమనము ॥అ॥ కమ్మని మధువుముగ్రోలుచు మనము నెమ్మదిగా పూలుగోయుచు సమ్మతి భావములిమ్మని మదిలోన సమ్మతిగా పూజలు నేర్పుతోను మనము ॥అ॥ అంగములోపల జూతామా భుజంగ భూషణు సేవ సేతామా అంగములోపల లింగము గనుగొని అంగ సంయోగము శృంగారముగా మనము ॥అ॥ మూడారువాకిళ్ళు మూతామా మోక్షద్వారపు తలుపు దీతామా వేడుకతో పోతులూరు నివాసుని ఇదాపింగళనడుమ వీరగోవిందుని ॥అ॥ పట్టితిమమ్మా మీపాదము బట్టి బయలైన బ్రహ్మ పూజ చేతామా గట్టిగ శ్రీ పోతులూరి యీశ్వరి దేవివన్ను చేపట్టి రక్షించు పరమ పద్మరాణి ॥అ॥

నాదనామక్రియరాగము ఆటతాళము.

ఎంతలెక్క దిరిగిన నేమిలేదురా చింతజేసి చూడకున్న వింతలేదురా ॥ఎం॥ ముక్కుదిక్కు యెక్కుబెట్టి నిక్కిచూడరా ఆదిక్కు మూలనేమొ గాని దివ్యమాయెరా ॥ఎం॥ ముసుకులోనె ముసుగువేసి పొసగ చూడరా ఆ ముసుకులోనె ముసుకుదీసి ముక్తి చూడరా ॥ఎం॥ ఆకాశమునగాలి విసిరెనదిగొ చూడరా ఆగాలిమూలమేమొగాని మూలచూడరా ॥ఎం॥ మూలమూలశోధించి ముక్తిచూడరా ఆమూల నున్న జ్యోతిని ముట్టించి చూడరా ॥ఎం॥ చల్లగాలి విసరితె మొల్లలాయెరా ఆ మొల్లల కాశించిన వాసన కొల్లలాయెరా ॥ఎ॥ ఎరుపు నలుపు తెలుపు లదియేమొ చూడరా పచ్చపసుపు కలసినట్టి పద్మమాయెరా ॥ఎం॥ సత్తు చిత్తు యొకటయితె శివుని పేరురా ఆసత్తు పోతులూరి బ్రహ్మస్వామి పేరురా ॥ఎ॥

యదుకుల కాంభోజిరాగము - ఆదితాళము.

ఆహా బ్రహ్మాండమయినది ఆదిమంత్రము మనబ్రహ్మం గారు చెప్పినది పెద్దమంత్రము ॥అ॥ తెక్కముక్కులేనిపక్షి రేయింబవలు తపస్సుచేసి వొక్కచెరువు చేపలన్ని యొకతేమ్రింగేను ॥ఆ॥ ఇంటివెనుక తుట్టెపురుగు ఇంటిలోనందరిని మ్రింగె ॥ చూడవచ్చిన జనులనెల్ల చూచిమ్రింగేను ॥అ॥ కాళ్లు చేతులు లేనివాడు కడవముంతచేతబట్టి నిండుబావి నీళ్ళన్ని యొకడెముంచెను ॥ఆ॥ ఏటిమీద స్వాతికొంగ వేటలాడుచును రాగ చాటునున్న మీను పిల్ల అట్టెమ్రింగెను ॥ఆహా॥ చెప్పినాడు వీరదాసు చోద్యముగాను ఆత్మ తత్వము గొప్పవరు దీనిభావమువిప్పిచెప్పినుతే చాలు ॥ఆ॥

నాదనామక్రియ రాగము -ఆదితాళము

చెడుగుడాడెనే బ్రహ్మం బలిగుడాడెనే చెడు గుడు గుడుయని గుమ్మన్నాదము కలసిబిందుకళలను గూడుక ॥చె॥ ముప్పదిరెండక్షరములలో మేలయినదొక యక్షరంబుతో కై గుబికై గుబికై గుబిగూయుచు నాల్గుముఖముల నలుగురితరిమి పదిదిక్కులకు పరుగెత్తించి చెట్టుకొట్టగా పాలుకారగా ॥చె॥ చండతేజమై నిండు పౌర్ణమి పండువెన్నెలై ప్రబలికాయగా అకటముగ్గురుయాకట నలుగురు నడుమనొక పెనుపుద్ది కతో నిలిచి సోహం సోహంసోహంబని చెంగటబలుకుచు ॥చె॥ ఆర్గురు చెల్లిరి ఆట గెలిచెను అయ్యజూచెను ఆనందించెను వింత తెలిసిన వీరపోతులూరు ॥చె॥

ఆనందభైరవి రాగము - ఆదితాళము

ఎక్కడివింతే ఓయమ్మా ॥ యెక్కడివింతే ఎక్కడివింతే వీరగుడు వెదకిపట్టి నన్నుతెచ్చి మతముల మంత్రాలమెల్ల హితవు జేసిదారబోసె ॥ఎ॥ పుట్ట గిట్టకుండ మేనభూతి పూసి ఈ తీరు

కాలజ్ఞానతత్త్వములు.

పట్టులేని సంసారభ్రాంతులన్ని విడువుమనె ॥ఎ॥ కామక్రోధ లోభ మోహ గర్వములను కడకుజిమ్మి కారణమైనా దీపములో కన్ను దెరచిచూడుమనె ।ఎ॥ ఎక్కడివింతే వీరగురుడు వెదకిపట్టి నన్ను దెచ్చి ముక్కుదిక్కు యెక్కబెట్టి నిక్కిచూడుమనె నమ్మ కుండలనగా వాదమనగా అఖండమైనా జ్యోతి జూచిరెండుయిం డ్ల నడుమ అపజకుండలి రేచింపుమనె ॥ఎ॥ చర్మ ధర్మ మిదున మనగా శేషినే శేషిననగా వాసియైన వీరగురుడు వాసిగాను యేలెనమ్మా ॥ఎక్కడి।

రాగము ఆనందభైరవి -ఆదితాళము,

చందమామ చందమామ చందమామ ఈసంధితెలిపే జ్ఞానులారా చందమామ కాయమను పుట్టలోన చందమామ పాము మాయెగానే మెలగుచుండు చందమామ ॥చ॥ జంట నాగస్వరములూది చందమామ పాము పాదు పెకలింప వ లెను చందమామ ॥చ॥ తొమ్మిది వాకిళ్ళు మూసి చంద మామ పామును నెమ్మదిగా పట్టవలెను చందమామ ॥చం॥ భక్తియును కట్టుగట్టి చందమామ పామునుయుక్తిజేసి పట్ట వ లెను చందమామ ।చ॥ దేహదేహములనందు చందమామ పాము తెలియకుండా చుట్టుకొన్నది చందమామ ।చం॥ అప జ మంత్ర ధ్యానముచేత చందమామ పాము అఖండ కళల తో వెలుగుచుండును ॥చ॥ పామునుబట్టె జోగి యెవరె చందమామ వోహో అతనిపేరు సిద్ధగురుడు చందమామ ॥చ।

రాగము సౌరాష్ట్రం తావుతాళము,

తియ్యనిమామిడి పండు పండుతినబోతె దొరుకదు తీపుమెం డులు ।తి॥ పండు వృక్షము ప్రజలెవ్వరెరుగరు పరమాత్ముడనయి యాకుపై నుండురా పడుయిరువయినాల్గు పర్వ

ముక్తై యుండు పరమగురుధ్యాన పరులకేపండు ॥తి॥ విత్తులేని పండు విశ్వములోనుండు సత్యము యీమాట నిత్యమయా హత్తుగ తల్లికి ఆబిడ్డమగడయితె సత్యము యీమాట నిత్యము గనుడీ ॥తి॥ కొమ్మలు కొనపూవులుగూడి విఱ్ఱవీగుచు నుండు మణిమంత్రమనియే మహిమతోడ అల్లుండ్లు కొడుకాయ తండ్రి పెనిమిటాయె అమ్మకూతురు చెల్లె అనుభవమైయుండు ॥తి॥ ఆకులు పువ్వులు అనందముగ పిందె లోకములో కాయకాచి యుండు ఈ కాయలోను కాయ పాకము తెలిసితె క ఖా లు చదివితే కలమాగుపండు ॥తి॥ ఒరులాకు నాపండు యొకదినుసుగా యుండు నరులకు యీపండు సమ్మకుండు ధరలోన యీపండు దాసులకై యుండు పరులకు యీపండు పండుగాకుండు ॥తి॥ జనులు లోకబేధమున చపలమయి పొయ్యేరు జనన మరణములేని జాతిపండు వాలాయముగా పండు ఓంకారమై యుండు మాతల్లి మహమ్మాయి మర్మామీపండు ॥తి॥ ఆలు మగడు రెండు ఆవిలేని వాడు కొడుకు కూతుకుకన్న కొడుకేడిరా అల్లుని తల్లియు హరిహరాదులకంటె ముల్లోకములతోడ ముగ్గురిని మ్రింగు ॥తి రేయి పగలునులేక రవిచంద్రులును లేక పంచభూతములులేక ప్రతి భూతమై పదునాల్గు లోకములు యేలుచున్న సిద్ధగురుని వద్దనేయుండు ॥తయ్యని॥

రాగము — మోహన ఆటతాళము.

ఏమిదేహము పనికిరాని దెందుకీ మోహము జాల మనెదు సంసారబంధములోన జిక్కి మూలమెరుగని ॥ఏ॥ పంచేంద్రియములను తనలో శోధించి త్రుంచి వేయకను చంచలముభేదించి తనలో మంచి ప్రకృతి అంచితముగ మంచివాడై గురుని పంచనుపొంచి కాచియుండ నేరని ॥ఏ॥ వాడలోపలను యేడిం

టిసి జోడు కూడుకొని ఆరుగూడక మూడుదెలిసి జాడగూడ యేకముగను కాటుకపక్షుల రెంటిని కదియబట్టె క్రమము తెలియని ॥ఏ॥ అష్టపదములు యెల్లప్పుడు నిష్టదెలియకను కష్టపడకను యిష్టమెరిగితె కిష్టలన్నియు నష్టమగునుదృష్టిలోపల దివ్యాత్మను నిష్ఠతో జూడంగనేరని ॥ఏ॥ మూటబెనగుచును ముమ్మారు చోటుగానకను మూడుమూడు ఆరుగడచి ముక్తిపతిని అండజేరి మోడివేసి కోడిపామును వేడుకతో నాడింపనేరని ॥ఏ॥ జ్ఞానమెరుగక ఈ మానాభిమానములోన బెనగుచు కానరాని కోనజొచ్చి సోముగూడి మేనుమరచి తానుతానై సిద్ధగురుని దలచి తన్మయమందనేరని ॥ఏ॥

నాదనామక్రియరాగము—చాపుతాళము.

మనసు మనసున బెనగి మనసుయేకముజేసి మనసుమర్మముగన్నదెరుకా । కనుచూపులకు నడుమ ఘననాసికము గాలి కదిలిరెండొకటైన దెరుకా అక్షరంబులకాది అక్షరము తాదెలిసి అక్షరము పరియించుటెరుకా అక్షరంబను ప్రణవమాలించి వీనులను అనుదినము వినుటయే యెరుకా ॥మ॥ చీమయొక్కటి కోటి సింహముల దిగమ్రింగ శిఖరమందుండుటేయెరుకా హేమవర్ణము దోమయెనిమిదీ యేనుగుల వేగమున మ్రింగుటేయెరుకా ॥మ॥ వర్గముల కారింటవైపు దెలిసి తనలోను నిర్గుణంబయి యున్నదెరుకా దుర్గుణంబుల మూటిగూలద్రోసి తనలో భర్గుడై ప్రభుగన్నదెరుకా ॥మ॥ కప్పయొక్కటి యైదు పాములను దిగమ్రింగి కాలుదువ్వుచున్నదెరుకా గొప్పముసలిని చేప చప్పరించకమ్రింగి చొప్పణగియున్నదే ఎరుకా ॥మ॥ షట్చక్రములు గడచి నడిమి వాకిలిదెరచి నాగేంద్రుడులేపినదెరుకా ఇడపింగళలు గడచి ఈ జీవహంసతోకూడి కుంభకమైనదెరుకా మనసు మేఘ

మెరుములు తళుకుమేలైనఝుడివాన యెడతెగక కురిసినదె ॥యె అరుదైన మాధుర్యమనుభవించుట సుఖములన్నిటిని మరచినదె యెరుకా ॥మ॥ గంగయమునల నడుమను ఘనమైనమేడలో అంగనతొ గూడినదె యెరుకా రంగైనరవికోటి కాంతుల కాంతియయి మనసిద్ధగురు జేరుటెరుకా ॥మనసు॥

ధన్యాసిరాగము – ఆదితాళము.

మగ్గంబెట్టి నేసేటందుకు మోక్షంబిది వినరయ్యా భక్తో దేవ స్యాయనిమగ్గం పదిలపరచితా నేయవలెన్ ॥మగం। ఆది కమలమున గణపతినెప్పుడు అర్చించి పూజలు చేయవలెన్, పదిలపరచితా బహుపినయంబులు బంధించుమఆసు పెట్టవలెన్ వాద్దికతో విషయంబులనే నూలు చెదరక ఆసు పోయవలెన్ ॥మ॥ కామక్రోధ లోభ మోహములను కదలకుండునట్లుకట్టవలెన్ నీమము తప్పక నీమార్గమున నెమ్మదిగా పరుగెత్తవలెన్ మమతలు బాసి మాయనురోసి మార్గమనే పడుగు జేయవలెన్ ఏమారకను యిరువైయెదిట యెంచిపడుగేది మర్దించవలెన్ ॥మ। పూనిగురువాక్యమను కుంచెదీసికొని పొలుపుర పడుగు నేయవలెన్ అంత అష్టమదంబుల నెప్పుడు అంటకుండ అంటైత్తవలెన్ యెనసిపంచభూతములబట్టి యెనసిపడుగు యెంచవలెన్ పనిబూనిగురుదృష్టి పదిలపరచి లెస్సబావంబనె ఉచ్చుతుక పలెన్ ॥మగముబట్టి। అలలుసుళ్ళులేని ఆత్మవీధిలో అల్లువేసిమలబట్టవలెన్ వెలసి భ్రూయుగమధ్యంబున వదలక మగ్గము సాచవలెన్ బలిమిగ నాదంబనియెడు మోకున బంధించియు నేతనుచాచవలెన్ తళుకు తళుకని తళుకున మెరసెడి తాటించి పలక తాటించవలెన్ ।మ॥ నడినాళంబున నాడికొమ్మున నరుముగ కండెక్కించవలెన్ కుడియెడమల తిరిగే పవనము

కాలజ్ఞానతత్వములు.

గురుతు దెలిసి నేత నేయవలెన్ నిండు వేడుకతొ పండువెన్నెలలో నిలిచితమంతట యెరుగవలెన్ దండిగ సిద్దగురు అండను జేరి దానియెరిగి దిగనేయవలెన్ ॥మగ్గం॥

నాదనామక్రియరాగము. చాపుతాళము,

జ్ఞానబ్రహ్మానంద యోగ జన్మ కర్మములెడబాపు చిన్మయయోగి ॥జ్ఞాన॥ చిత్తమనేపట్టణమందు చిన్మయుడనె రాజు రాజ్యము సేయగానుబుద్ధియనె మంత్రితోను పురుషార్థమేమని తలపోయగాను ॥జ్ఞా॥ ఒడలునీళ్ళ తడపనేమి వూపిరిబిగబట్టి యుండాగనేమి జడలుధరింపగ నేమి మాయజాలము జేసితె జన్మపాపనమా ॥జ్ఞా॥ బూడిదెబూసితెనేమి ఊర్ధ్వ పుండ్రముబెట్టిన పురుషార్థమేమి మూడుగుణంబులకామి తాముక్తుడు కాకున్న మునిసిద్ధుడౌనా ॥జ్ఞాన॥ ఆడ గురుని పట్టవలెరా పదియారు గురునిపట్టి బంధింపవలెరా వేరొక్కటిని తెలియ వలెరా తావెలుగైన తెరచాటు తానిల్వవలెరా ॥గ్నాన॥ తొమ్మిది తూటుల బాటా ఆదికల్మషములకెల్ల దాపైన గూన లక్ష్మిగాదుర గురునాన యిదినాశముజెందును నానావిధాన ॥గ్నాన॥ తొమ్మిదితూట్లు మూసి దొంగలుండెడి చోటెల్ల సాధించతెలిసి తుమ్మెదనాదములెంచి తాను తుల్యమైన స్వానుభవమున నిలుపవలెరా ॥గ్నా॥ సతిపతులిద్దరు గూడిచాల రతిసేయగ శుక్లశోణితమును గూడి సుతుడాయె గర్భమువీడి దానసుఖములేదురా పరికించి చూడ ॥గ్నానా॥ తల్లిదండ్రులు అన్నలు మరితమ్ములు బావలు తగ చుట్టుకొన్న ఎల్లబంధువులున్నను తానుతరలి పొయ్యేవేళ తనకెవ్వరన్నా ॥గ్నా॥ పరబ్రహ్మమే సత్యమౌరా పరమానంద పానము చేయవలెరా గురుపాదమే చేరవలెరా ధృఢమైన తత్వము తా దెలియవలెరా ॥గ్నానా॥

కాలజ్ఞానతత్త్వములు.

ధన్యాసిరాగము-ఆదితాళము.

ఎవరని యడిగితె సిగ్గవుచున్నది ఏమనిచెప్పుదువినరయా నేత్రాకారుడై లోకములోనికి మూత్రపు గవిదాటొస్తినయా ॥ఎ॥ మొట్టమొదట పుట్టివచ్చినవూరు వుచ్చగుంటలో వునికయా ముట్టు మైలనే యిరువు జేసుకొని ఇష్టముగా నేనుంటినయా ఎ॥ తల్లి దండ్రుల ముదమునబుట్టిన తత్త్వర తనువని తెలియరయా తాను పట్టని దేహములోపల పొట్టలోనె పుట్టి వస్తినయా ।ఎవ॥ శుక్ల రక్తములు చుట్టుకొన్న యెవరని యడుగ నేనున్నదయా చీము పులుసు వుచ్ఛిష్టము రోతలో చుట్టుచవికలో నుంటినయా ॥ఎ॥ బూతుకుపుట్టిస పీతరీబుజ్జిది పాదుజేయయేమున్నదయా పుత్తు తేపుల చిత్తరి బొమ్మలె పెత్తనగాడై యుంటినయా ॥ఎవ॥ తొమ్మిదిటికెల మేడలోపల కర్మరహితమైయుంటినయా తమ్మ వీర లింగంబు సద్గురుని నమ్మి సేవించుచుంటినయా ॥ఏవ।

నాదనామరాగము-రూపకతాళము

చేతులకందవురుండు శివనీతులు చెప్పంగ విందురటన్నా చే ఊరిపడమట నొక్క పాములేనిపుట్ట పుట్టలోన యూర పిచ్చి రట పుట్టమీదనొక్క పూసలవెళ్ళియట పడెదేసివెన్న మెక్కు నటన్నా ॥చేతు। మొదలులేని మ్రాకు ఆకులేని తీగ తీగకు ఐదు కొమ్మలట మొగ్గలేనిపిందె తొడిమలేనిపండు నోరులేనిబాల మ్రింగెనటన్నా ॥చే॥ గుఱ్ఱము యెనుబోతు కూడిచరింపగ బల్లిమీద నడచునటా ఱెక్కిపోతుజింక పుణ్యమానుమీద నమలక యాబయలు మేమిటన్నా ।చేతు। గురుతుగ యాగంటి గురుకృప గలిగితే గురుతుగ సంజయ్య తెలుపునట శివుని భక్తులయితె శివుని సన్నిధికిని చేరమని శివుడుతా చెప్పనటన్నా ॥చే॥

[9] **కాలజ్ఞానతత్త్వములు,**

యదుకుల కాంభోజిరాగము - ఏకతాళము.

కంటిపుచూ కైవల్యము కన్నులయందు వింటిమయ్యా ప్రణవనాదము పీనులయందు ॥కంటి॥ చూపులో చూడంగాను చిన్మయ రూపమున్నది ఆరూపులోనే బ్రహాండమంత వ్యాపించియున్నది రేపుమాపులేని వెలుగు వెలుగుచున్నాదీ ఆపాపలందె పరమపదము ఒయలైయున్నాది కంటిగుండ్ల రెంటి నడుమ నక్క కూయుచున్నది ఆగడ్లు త్రిప్పిచూడ పరమ గోప్యమున్నది గవనియొద్ద ముసలియొకతె కావలియున్నది ఆగవని గడచినను ముక్తి కాంత యున్నది ॥కంటి॥ అకులేని మ్రానుమీద కాకియున్నది కాకియున్నది ఆకాకిముక్కులో బంగారమున్నాది బంగరంపు తీగమీద కొంగయున్నది ఆకొంగముక్కులో శివలింగమున్నది ॥కంటి॥ నూతిగట్టుతుదను నొకనాతియున్నది ఆనాతి నెత్తిమీద పెద్దకోతియున్నది కోతినాతిమీద పరంజ్యోతి యున్నది ఆజ్యోతియందే యాగంటీశుడు స్థిరమైయున్నాడు ॥క॥

నాదనామక్రియ -రాగము చాపుతాళము

సంధ్యవార్చే విధము తెలియండి సంధ్య తెలియని వాడు సన్బ్రాహ్మణుండగునా ॥స॥ సంధ్యనిస్సంధ్యలును పొందియునీ లోనేయుండు బందెసందులు మీరపై సంధినుంగి ॥స॥ ఆదినీల తోమిద మధ్యస్థాదిసుకళ ఆపియవిద్యుల్లేఖ అనగమరియున్ ॥సం॥ ఆదియనివార శూకాగ్రి సూక్ష్మంబనుట విదితా పోజ్యోతి ఓంకారమాయెన్ ॥సంధ్య॥ ఓమిత్యేకాక్షరం బనిచక్షుల నడుమను జేరవినరాదా చక్షులేమనసు మనసేచక్షువు చంద్రమా మనసోజాత ॥సంధ్య॥ చక్షుః పూర్వో అజాయతయని అనుగత యాగంటి గురుకద ॥సంధ్య॥

కాలజ్ఞానతత్త్వములు.

ఆనంద భైరవిరాగము - ఏకతాళము.

గుట్టుతెలిసి తెలుసు కొనరె గురుతుగాను జాణలారా ॥ జట్టుజయటనుండు దీనిభవమెల్లను ॥గుట్టు॥ గండుపిల్లి లోకమెల్లా గాలించి యేలగాను కొండయెలుకలొక్క రెండు కొలువు జేసెరా అండజాయ చిలుకలయిదు అవిగాచు కుండగాను పండుకోతు లొక్క రెండు ప్రహరితిరిగెర ॥గు॥ ముప్పు ముప్పు గొడురాలి మూతినొక్క కొడుకు బుట్టి గొప్పకొండలేదుమ్రింగి గురకపెట్టెరా ఉప్పుచప్పు యనక నొకడు పురికిమింటి కెగియగాను కప్పగంతులేచి పులినికరచి చంపెరా ॥గు॥ భువిని నోరులేని మిడతపులిని మ్రింగెనమ్మదాని వివరమెరిగియొక్కనక్క వికవిక నవ్వెరా అవిరళముగ తెలిసిజూడ అలవికాదు యెవరికయిన తలప యాగంటి గురుడు తానెతెలుపురా గుట్టుతెలిసి తెలిసికొనరె ॥గు॥

సావేరిరాగము - త్రిపుట తాళము.

చదివినందుకు మోక్షసాధనంబేది చదువకుండినజనులు సాధింపలేరా ॥చ॥ సకలంబు బ్రహ్మమని చాటంగ శ్రుతులందు లోకచోటలేదనుచు వగవంగవలెనా ॥చ॥ గరిమతోడుత హృదయ కమల మధ్యమునందుపరిపూర్ణదనిమాయ తగులాటలాయెన్ ॥చ॥ పరమగురుడేకాంత భావజ్ఞుడై వెలుపడగ పదునాల్గు జగజాలములన్ పరమగురుడేశంటి కర్త నందీశ్వరుడు కరుణ జీవన్ముక్తి గలుగుపేగాక ॥చదివి॥

మోహనరాగము ఏకతాళము.

కోరి కోరి పరమగురుని కోరిజేరరే కాలకర్మములకు కడకుజిమ్మరే ॥కోరికోరి॥ కాలిమడమ గుదమునందుగదలకుండ నెత్తిపట్టి మూలబంధతత్వగతిని మురియుచెప్పరే ॥కోరి॥ కంటి

లోన యింటినడుమ కంటిలోనుకన్నుదెలిసి కంటిపాపనంటి పెనగు ఘనులు యెవ్వరే ॥కోరి॥ ప్రాణ ప్రాణవాయువులను పరగ నైవేద్యంబు జేసి పూనికాయ సిద్ధిపొందెడు పుణ్యులెవ్వరే ॥కోరి॥ మాటలాడక మృతమును మేటి బ్రహ్మరంధ్రమునను మేటి హంసతోను గలసి మెలగుచెవ్వరే ॥కోరి॥ పరమ గురుడేకంటి భవ్యలింగమూర్తికరుణ పరమలింగ సుఖము జెందు ఘనుడు యెవ్వరే ।కోరికోరి।

సావేరి రాగము - అటతాళము.

సొగసైన కన్నులచూపు లుడుగక గాని మగువలపొందేల మానునో అయ్యా తగజిహ్వాచాపల్య తనయుడుడుగక గాని పగల యింద్రియమేల మరలునో అయ్యా ॥సొ॥ పాపనియ్య మోహపాశముడుగక గాని అన్యాయవర్తనమేల అణుగునో అయ్యా ॥సొ॥ మాయపు సంసార మమతలుడుగకగాని కాయసిద్ధులెట్లు కలుగునోఅయ్యా ॥సొ॥ కామాది గుణదోష కర్మముడుగకగాని పామరభావమేల పాయునోఅయ్యా ॥సొ॥ కొనసాగి యాగంటి గురుని నమ్మకగాని ఘనజన్మఫలమేల కలుగునో అయ్యా ॥సొగ॥

ఇంగ్లీషు వర్ణమెట్టు రాగము - ఆదితాళము.

కంటిపాపలనంటరా మూటవాల్గింటరా నాల్గింటి ఐదింట ఆరింట అరసి చూడరా ॥క॥ యెక్కరాని మానుకొమ్మ నొక్క పండు పండెరా, పండెనని చిక్కిచూని నిలుకలేదు కణవెరా, పెక్కుచిలుకలాకు పిల్లి నొక్కచోట పొంచెరా పొంచెనని నిక్కిచూచి కుక్కలయును మొరిగెరా ॥ చోద్యమైన గొడ్డుపిల్లి రాజ్యమంత మేసెరా ॥క॥ బిలబమైనపిల్లికూన పెద్దపులిని మింగెరా వీధిలో పొమ్మయొకపిల్ల వీరభద్రుని మ్రింగెనురా చీమకోట

గూడుకొని మిద్దెలు మేడలు కట్టెరా మిద్దెమీద కన్యపడుచు పెద్దకూతపెట్టెరా మూగవాడు వేదమెల్ల మొదటనుండి చదివెరా ॥క॥ ఎండనీడ లేనిచోట వుండెవురుములు చూడరా పాము కాటు విషములేక కాటుఅందుట చూడరా మూడు లోకములుయేలు ముసలికోతియొక్కటి చోద్యమైన ఘంటయ్యను దేవుడని నమ్మెరా ॥కం॥

నాదనామక్రియరాగము అటతాళము.

అడిగినప్పుడె చెప్పగూడూనా బ్రహ్మానుభవము ఆత్మానుభవము అడిగినప్పుడె చెప్పగూడూనా బ్రహ్మానుభవము ఆత్మానుభవము ఆడిగినప్పుడె చెప్పుటకు నిది పడుచులాటల భ్రాంతజన్యము ఉడిగి నిర్మల మాయనువిడిచి నిలిచిన స్వానుభవమిది ।అ॥ టక్కునగు సంసారజలధిలొ ముక్కుముంచక మునుగక్రిందుగ చిక్కిపొరలు నింద్రియంబుల టక్కరణచియు మున్నపెద్దలు పెక్కు సంసారములు విడిచెరే మోక్షంబు కొరకై చక్రవర్తులు నగరు విడిచిరే రాజాధిరాజులు మ్రొక్కి గురుని వంచగాచిరే ఋష్యాదులూరక దిక్కుదెలియక శఠవికేగిరే నిక్కముగ మోక్షంబుజెందెడు నిలువడొక్కటి లేనియిప్పుడు దక్కినట్టుగమాటలాడ మీదయకు పాత్రులు మన్నమాత్రమె ॥అ। తనువు ధనమున సంపదయులా వెలసియుండి గురుని కొలవక వెనుకవెనుకనుగాదుకొనిరి దినదినంబును జేయక గుణములవి మూడణగిపోవునా జీవేశ్వరులకు గుణములణగడు తావు తెలియునా ఆదరణములను బెనచుకొనిపై తేలవిచ్చునా అరిషడ్వర్గములను దునకలు పడదన్నకుండునా ఆనయము తదోద్భదితంబగు అత్మతత్వము నెరుగజాలక శునకముగ తనబుద్ధి దిగక మనసు నిలకడలేనివారికి ॥అ॥ కొంటె గురువు శిష్యవర్గము

గురువు శిష్యవర్గము వెంటతగిలి బాధసేయుచు తుంటమాటలు నేర్పి సాధుల గేలిసేయుచు రంటుకొనిబల్ తంటతగవుల బాధ చేతూరు మీరెంత మీకంటె మేమెయెక్కువంచు గోవింద అజముక్కంటి మాపనివారలందరు ఇటువంటివారలు యింట యింటను యెత్తుకూళ్ళదింటు తమ మనమి వచ్చినట్లుగ కంటు వాదంబులుడుగని కొంటెలకును దుర్మార్గజనులకు ॥అడి॥ బుద్ధి చాలక చేయబోదిపి సిద్ధమగు శ్రీ కంబగిరిని శుద్ధమళ్ళ నరహరిపై బుద్ధి నిలకడలేనివాంకి॥అగిగి।

మాయామాళవిరాగము-చాపుతాళము.

రామభజన సేయరాలమిడీకా సీతామసమణచర దగిడీకా ।రా। దూముధాము లేమిజేసి నోముకొన్న ఫలమెకాని తాము తాము తరలిపొయ్యే దారియైతె తెలుసుకోరా ॥రా॥ కండక్రొవ్వు చేతనిట్లు తిండిపోతుల గూడీ వుండబట్టక తిరుగబోతె గండ మేలతప్పునయ్యా ॥రా॥ తల్లిపిల్ల యిల్లువాకిళ్ళెల్ల మాయకల్ల గాని దొరలబోసి యముడుచాల కర్లగొట్టి పొరల చేసును ॥రా। టక్కు పిక్కు లాడిపిచ్చి కుక్కరీతి మొరగవద్దు జక్క లేటి కంబగిరిని చక్కనయ్యనక్లై మ్రొక్కుము ॥రామా॥

సురటరాగము - ఏకతాళము

అదిగో చూడవె మనస ఆత్మలోముక్తి పదిలముగ సాధింపబ్రహ్మంబె తానగును బ్రహ్మ బ్రహ్మంబని బేదించి కొలిచెదరు బ్రహ్మ బ్రహ్మముగాదు పరగంగవినుడి బ్రహ్మ బ్రహ్మంబైతె కుమ్మరాకారమున బొమ్మలను జేసుకొని తానమ్ముకొనునా ॥అది॥ విష్ణు బ్రహ్మంబని యిలయందుకొలిచెదరువిష్ణు బ్రహ్మముకాదు విశ్వంబులోను విష్ణు బ్రహ్మంబయితె కృష్ణావతారమున విటకత్తెలనుగూడి తాకష్టపడునా ।అ॥ శివుడుబ్రహ్మం

సృష్టిలోకొలిచెదరు శివుడు బ్రహ్మముకాదు సిద్ధాంటుగాను శివుడు బ్రహ్మంబైతె శిరముచే ధరించును కాటిలోపలశివుడు కలియ దరిపోనా ॥అ॥ ఆరుమూటినిదాటి మేటి శిఖరముమీద ధీరముగ వెలిగేటి ధీవరేణ్య పదిలముగ పూదోట ప్రభువు వంటి నయపుడె ఘనమైనమోహాబ్ధి కడనీదజడుడు ॥అ॥

కాఫిరాగము - చాపుతాళము.

అదిరాముక్తికి త్రోవ యదిగా సాధించు పదరా యీబూటకం బొప్పదు నామదికి ॥అ॥ వదలక గురు కొల్వచలెరా నెర నమ్మి పదపడీలోచూపు చెదరనియ్యకురా ॥అ॥ బొమ్మరింటిలో మంచిసొమ్ము వున్నదిరా ఆసొమ్ముదక్కించుకో నొక సూటియున్నదిరా ॥అ॥ ఆరువాకిళ్ళుమూసి ఆందుగొద వినుచు ఏరులు గూడినచోట యేకాంతమునను ॥అ॥ ధీరతతో చిన్నిదిడ్డి దూరెవవు కారుచీకటిలో కదలకటునిలిచి ॥అ॥ పొంగుపొంద గురుబోధ భూతియెగజల్లి తెలివివే చీకటికూడ చివ్వేముట్టించి ॥అ॥ తెల తెల తెల్లవారె భానుడుదయించె అలపట్టపగలే చిక్కులు గనిపించె ॥అ॥ చెలరేగి కళలలొ చంద్రుడుదయించె అలవీరపూవోట రామన్న యితడు ॥అ॥

సావేరిరాగము - అదితాళము

చెడుగుడాడెనే మారంగయ్య చెడుగుడాడెనే చెడుగుడాడెనే మారంగయ్య చెడుగుడాడెనే ॥చె॥ చెడుగుడు గుడుయనిపలికెటి నడుమను పాడినవినబడి ఆటాడను ఏడులోకములు యెదలేకెప్పుడు వాడవాడలో వడిగలవాడె ముడివిడిచి మూడే మ్రింగి ॥చె॥ నాటకవీధిలో నేటుగనొంగ ఆటలాడుచును అటుయిటు అవలవృక్షముపై నటపాత్రుండై ధీరుడై జీవలో దివ్య విరాపైన మార్గమున నాటకధారియై చాటును చతురాక్షరిని మ్రింగి

కాలజ్ఞానతత్త్వములు.

॥చె॥ రంగరంగ వైభోగ రంగమున రథాంగుడయి బట్టపయలుగ బల్గుడుగుడుయది జంఘలు చాచుచు రంగుగ పంచాక్షరిని మ్రింగితె అంతాంతకునొక అంతస్థానమున కాంతి కాంతకే కాంతంబొకట్టై కుంతెనలోల ముకుంటెనకాడై అంటియింద్రియ సంధానుండై అంటిఅంటకను అత్మలొనతడై యందుషడాక్షరి నంగిటమ్రింగి ॥చెడు॥ సత్తచిత్తు సదానందంబై సకలాత్మలలో సర్వముతానై సర్వశేషియై సర్వేశ్వరుడై సిద్ధులలోపల చిదానందుడై శాశ్వతముగ శతకోటి విలాఘుడై సతతము సత్యమై శక్తిసహితుడై అష్టాక్షరిని అంతలోనమ్రింగి ॥చె॥ దశనామంబుల దశవీధుల దేవేంద్రలోకమున దేహము నిమిడియు దాస దాస దాసానదాసులకు దాసుడైన విడెప్పదాసునికి ద్వయము నాంచారుదేవి యిలద్వయ క్రిష్ణవాణితో ద్వైతుండై దేశాదేశాధిధీరుడు హరితాసుతానె తత్వము తత్వము యతిపతి యేకాక్షరిని మ్రింగెడు ॥చెడు॥

ధన్యాసిరాగము - ఆదితాళము.

మాయను నరికే మర్మమువున్నది న్యాయము వినవే వో మనసా కాయములోపల వుపాయము కనుగొని మేయవలేన్ పరమే వోమనసా ॥మా॥ అండపిండ బ్రహ్మాండము లన్నియు కుండలియనవే వోమనసా దండిబావమిది దారిజూపితినిక ముండమోపివలెనుండకె మనసా ॥మా॥ చెట్టు యెక్కుటకు గుట్టు తెల్పెద పట్టుపట్టవే వోమనసా పట్టువదలకను బ్రహ్మమునీలో ముట్టివిడువ వలె వోమనసా ॥మా॥ తంటలుమారై కంటిచూపులో యంటి చూడవలె వోమనసా కొంటెతనమున యారింటి విడిచి గురినంటి చూడవే వో మనసా ॥మాయ॥ తిరుపతివెంకటరమణుడె గురుడని యెఱుకమరువకే వోమనసా ధరణిలో నర

సింహదాసుని వాక్యముపరమనివినవే వో మనసా ॥మా॥

ముఖారిరాగము -

నాదంబతి జాగ్రతగా వినుమనసాసాక్షాత్‌సద్గురు ప్రణవనాదం ॥నాదం॥ సద్గురుబోధం సంస్కృతిబేదంయక్షరబేధందశవిధనాదం బది ఇరుగిరులపైగా నెక్కి వినుమిక్కిలిగా గురుని కీలకమున దక్కి యిదుగురులకును యిష్టదైవమును చిరునగునగుచును చిత్తదృఢంబున పురమునువెడలి పరమునుజేరి సరి గరి గరి గరి హంసోహంబనుచు ॥నాద॥ కంటిపాపను కట్టివేసి కర్మముల జంట పాయక కట్టికోసి కంటిపాపను కిలనుగపెంచి మంటిబొమ్మను మిణుగుగదిద్ది గంటనక్కను కూయక కట్టి ఘంటానాదము ఘణ ఘణ వూదుచు ॥నా॥ పట్టువిడువక పట్టుఒట్టి పక్వము తోడను పిట్టను బట్టి బిగియకట్టి పట్టువిడువక పరమహంసను తిత్తి కట్టిక తయ్యనిఫలములు చెట్టుపైగను చేరిచరించుచు దిట్టముగా యిల ధింధింయనగా ॥నా॥ ధరను ఘటికాద్రియందునిలిచియున్న మహాత్ముడయిన హరినిపుదివి పలచి ధరలో ధగధగ మెరయుచు ముక్తిని సురలుమెచ్చ యీ నరలోకంబున చెలుకుపాలు చెల్ చెల్ మనగను నరసింహదాసుని చేరిభజించి ॥నా॥

మాయామాళవి రాగము - ఏకతాళము.

హరిఓం హరిఓం అనరా ఆదిబ్రహ్మమేగనరా హరిఓం హరిఓం అవిఘ్నమస్తుశివాయ గురుఓం హరిహరియనరా అంతర్మయమున గనరా ॥హ॥ అయిదక్షరములుయనరా అంతర్మయమున అల్పితే బ్రహ్మము ఆద్యంతమైజ్యోతిరూపమై రూపమందున సూక్ష్మమువెలుగై నాదుబిందులై ఒకటై రెండై మూడై నాలుగై అయిదై ఆరై ఆరింటిలో ఆడుచుపాడుచు అత్మరూపును అందము గనుగొని ॥హరి॥ శంఖచక్రములు గనరా అష్టాంగ

కా ల జ్ఞా న త త్త్వ ము లు.

యోగములు విడరా శంఖచక్రమున శాస్త్రములారై ఆరిం టిలో ఆకాశంబై అష్టభుజంబులు సృష్టికర్తయై తిరిలోకమందు దేవతలైదై ఐదులైదు లిరువైయైదింటిలో అకార వుకారములు రెంటిని విడిచి మకారమందున యెక్కిచూచుకొని ఓంకారం బును ఒకటిగ నిలిచి ।హరి॥ అకారబంధము వినరా ఓంకా రము బీజముగనరా ఆకారోంకారముల రెంటిని విడిచి అయిదక్ష రములు హరినారాయణ యని అంగములోపల లింగము గను గొనిలింగమందున నిలిచియుండినగురునిత్యముసత్యమునిజమనిన మ్మి సద్గుణంబుల సత్యవంతుడై సర్వమందున చిన్మయరూపమై చిన్మయ రూపముజేరి శివాయని ।హరి॥ దండి గురువులనుగనతా సామాన్యము కఠినంబిదిరా దండిగ గురుడే యితండు తేజమని కుండలి వాకిలి కోటదాటిహరి ఆరుదళంబులు అష్టాక్షరియై అక్ష రమందున అఖండ రూపమై రూపనామములు రెండును విడిచి సుందరనాథుని సూక్ష్మముగనుగొని సూక్ష్మమందున చూపును నిలిపి కంటిబొమ్మను కలసిజూచుకొని గురువేమన్నను మదిని నిలుపుకొని నరసింహదాసుని నమ్మినిలిచినీవే ॥హరి॥

నాదనామక్రియరాగము - ఏకతాళము.

కుక్కనుబట్టగవలెరా జీవా కుక్కనుబట్టగ వలెరా, కుక్కనుబట్టె పక్వమున్నది ముక్కుబిగట్టర ఓరన్నా కొక్కర కోయని కోడికూసెను అక్కర్థపడితా వీరన్నా ॥కుక్క। కొండ ముచ్చువలె కొంతసేపుతా నిండియుండును ఓరన్నా నిండియు న్నదని యెడబాసియుండిన కొండలెక్కిదిగునోరన్నా ॥కు॥ పట్టు విడిచిన పెద్దలకెల్లను పట్టుసాధన వోరన్నా గట్టిగనమ్ముచు ఘట మున పొర్లుచు పొట్టపేగులో వోరన్నా ॥కు॥ అంతర్మధ్యాకాశ మందున పంతములాడు వోరన్నా ఇంతకు చూడ శక్యము

యెంతమాత్రమిది కాదన్న ॥కుక్క॥ తిరుపతి వరగిరి తేజరూపు ని తరిమిపట్టరా ఓరన్నా ధరలో నరసింహదాసుని శరణని గురు ని యెరుగరా ఓరన్నా ॥కుక్క॥

ధన్యాసిరాగము - చాపుతాళము.

కామముమరచే నీమమున్నది రామరామయను ఓమనసా ప్రేమతో సద్గురు వేనవు చిన్మయునామము నమ్మవే వోమనసా ।కా॥ నీవు నేను అను బహువచనార్థముల తావుతెలియవే ఓమన సా దేవుడైన పరమాత్ముడే నిరంజన దేవునెరుగవే ఓమనసా ।కా॥ ధన ధాన్యంబుల దలచగ నేటికి ఘనముగాదె చీ వినుమ నసా మానక ఆత్మధ్యానమె మనకు మాపైయున్నది ఓమనసా ॥కా॥ గురునిగూడినదా నాడులందిరుగుచు స్మరణ జేయవె ఓ మ నసా ।కా॥ తిరచుగ నీవును తన్మయమందుచు వెలువకనిలువ వె ఓమనసా ॥కా॥ ధరణిలో చిత్తూరు పురమున కరిగి వరదుని గోరవె ఓ మనసా ॥కా॥

ముఖారి రాగము - ఏకతాళము.

జీవమా మాయాజీవమా జీవమా మాయాజీవమా ॥ జీవమా నీకెంతదెలిపిన త్రోవతెలిసి నడువవేమి కావరము అ ణచి సద్గురు భావమందు నిలువవేమి ॥జీవ॥ ఆశలనే అహము విడిచి యాశతో శ్రీరామభజన నాసికాగ్రమునజేరి దాశరథి య నవె హీన ॥జీ॥ నీతమార్గములను వెదకి నీయవస్థలన్ని విడిచి వాశ్రిత ఫలము తెలిసికొని వాక్కుమూసి ధ్యానమాడవే ॥జీవ॥ ధరణిపై శ్రీ నరహరి మాపురేపు యొక్కటిగ నాదుబిందు కళ లయందు నాట్యము దొక్కంగరాద ॥జీవ॥ తిరుపతి మాంపాహి వేంకట గుడుని గోప్యముగ ధరణిలో నరసింహదాసుని పరమ చిత్త దృఢముజేసి ॥జీవమా॥

కాలజ్ఞానతత్త్వములు.

నాదనామక్రియరాగము-చాపుతాళము.

మాయను నరికినవాడు గురురాయునితో జతగూడు పాయుచు విషయము రోయుచు సతతము యేయెడచూచిన యేకము దానై కుండలినటుభేదించి అఖండముగను భావించి అండపిండ బ్రహ్మాండమున తట నిండిపండియా నిర్వికల్పమున ||మా. మూడారువాకిళ్ళమూసి ఆమూలకవాటము దీసి ఇడాపింగళ జోడు జోడుకొని మూడుగడచి ఆమూలలముతానై మాయా ఆధారమున రేచించి మణి పూరకము కుంభించి కోరిన కోరికల నివారణ జేసెను నారాయణ గురు పారాయణచే మాయనునఱికినవాడు ||మాయ||

నాదనామక్రియరాగము-ఏకతాళము.

ఆనందమయుడుగావలెను పూనితానుతానై యున్న తావుగనవలెను ||ఆనం|| కామము కడకొత్తవలెను అష్టసామజముల మనము సయింప వలెను. ||ఆనం|| ప్రేమసద్గురు జేరవలెను దుష్ట తామసపు దుర్గుణములు తొలగింపవలెను ||ఆ|| సత్యమే మది నిల్పవలెను అసత్య దేహముమీద ఆశవిడువ వలెను భక్తిమదిలో నిల్పవలెను జీవన్ముక్తిమార్గము తాముందెరుగ వలెను ||ఆనం|| అక్షరాత్మకుడు కావలెను మూడక్షరంబుల భావమదితెలియవలెను దీక్షాధికారి కావలెను మోక్షకాంక్షచే తను సద్గురు జేరవలెను ||ఆ|| నిద్రరాకడ తెలియవలెను దాని భద్రపరచుక యోగనిద్ర బొందవలెను చిద్రూపమిపుడె కనవలెను ఖేచరీముద్ర కీలెరిగి సద్గతి బొందవలెను ||ఆనం|| వేషభాషలు మానవలెను తన్ను దూషించినవారిని భూషింపవలెను కాషాయధరుడు కావలెను నాదఘోషము వీనులయందు ఘోషింపవలెను ||ఆ|| చూపు మనసొకటి చేయవలెను సర్వవ్యాపకుండై చిన్మయాత్మగన

వలెను మేడమీదికి జేరవలెను ఆట జోడుబాయక హంస జూడగవలెను ॥అనం॥

సావేరిరాగము - ఆటతాళము.

అన్నమే బ్రహ్మమేరా జీవునకాధారంబనరా అన్న బ్రహ్మము అదిస్వరాట్టు యెన్నరాని పరమేకముతానై ॥అ॥ ఆది యనాదిరా అన్నము ఆపోజ్యోతిరా ఆదిబిందువై అమనస్కంబై ఆదిమధ్యాంతమున అంతరాత్మయై ॥అ॥ మూడుగుణంబులురా అన్నము మోదమ్ముతో గనరా మూడుమూలమై ముక్తిపదంబై మూటినిల్కడమూలముతానై ॥అన్న॥ చతుర్వర్ణము అన్నము శ్వేత దీపమురా కాంతారూపమై శివమై చతుర్వక్త్రిడై చతురాక్షరియై ॥అన్న॥ నాదము వినబడురా నారాయణ గురుడురాఆదిమూర్తియై అఖిలాండంబై ఆధారంబున అక్షరరూపము॥అ

నాదనామక్రియరాగము - ఏకతాళము.

అంతా చిన్మయం అఖండమద్వయం ఆనందో బ్రహ్మనందం వింతగాను అనుభవమంతయు దెలిసిన అంతరాత్మను చింతసేయవె ॥అ॥ స్థూలసూక్ష్మములు తానై సుకరంబై సుసేవ్యంబై ఫాలభాగమున బహుగోప్యంబై పావనమై ప్రత్యక్ష కరంబై మూలబ్రహ్మమై ముక్తిపదంబై మూటిమూటిమూడావల తానై కార్యకారణంబై కాలాతీతమైన కళలమించి చిత్కళలు వెలుంగుచు ॥అం॥ పంచబ్రహ్మమై పంచాక్షరమై ప్రణవంబై పంచ పంచ యిరువది అయిదులుతానై పంచవాక్యములు అంగ శూన్యములు అంచితముగ అభిమానముతానయి ॥అం॥ రక్తశ్వేత నిరాకారంబై రమ్యంబయి ధూమకృతియై ముక్తికమలమున మూర్తి త్రయముగ ముదమునజూచెడి ముగ్గురిలోశక్తిహితమై

కాలజ్ఞానతత్త్వములు.

శివమయి పరమశాంతంబై షడ్భావంబై వ్యక్తంబై వేదాంతసారమై వెలుగులోపల వెలుగుచున్నది ॥అ॥ ఏటికి యూరక భ్రమ చెందెదరు యెరుగరు తనలో నుండగను నాటకధారుడు నారాయణుడై కోటిసూర్యకాంతులతో వెలుగుచు అంతాచిన్మయం

ధన్యాసిరాగము – ఆదితాళము.

మోసపోకామూఢాసలునమ్మక మొదటనే కోసివేయవలెరా దేశములో పరదేశుడుండేవాసి తెలియవలెరా శేషశాయి పాదారవిందములు సేవింపవలెరా మాసినముత్యము వలెనే మురియుచుండవలెరా భక్తితోడ తనభావములో భక్తులకావలెరా శక్తిమాయలకు చిక్కకధృఢచిత్తుడుగావలెరా ॥మో॥ పిండాండంబును బ్రహ్మాండంబును పెనగిచూడవలెరా ఉండెడితారకమండలమందున తానునికిసేయవలెరా నిండి యేకమైయుండిన బనమదినీకు సేయవలెరా పండువెన్నెలై ప్రబలేటి తేజముల బయట చూడవలెరా ॥మో॥ గాఢాంధంబున రేయుంబగలును కలసి చూడవలెరా వాడేవాడై యుండిన ఘన శ్రీనివాసు నెరుగవలెరా సుద్యుక్తుండై విషయేంద్రియంబుల పూరకుండవలెరా నిద్రాహారము విడిచి ఖేచరిముద్ర తెలియవలెరా ॥మో॥ నిద్రలో ఘనభద్రమైనముద్ర తెలియవలెరా చిద్రూపంబున గలిగేజీవుని చిత్తు తెలియవలెరా ఉచ్ఛ్వాసనిశ్వాసంబులు విడిచే వుపము తెలియవలెరా బుస్సునవిసరే యసురగాలిలో భేరీపినగవలెరా ॥మో॥

ఆనందభైరవిరాగము – ఆదితాళము.

యోగమిదిరా యానంద భోగమిదిరా యోగమిదిరా యానందభోగమిదిరా చూపుచూచితె సుఖముపుట్టును చూపు

కాలజ్ఞానతత్త్వములు.

చూడర సుప్రసన్నుడ చూపుచూడక గూఢకామరి లోపలదీపంబు గనరా ॥యో॥ బయలు జూడర భావమునను బయలు బ్రహ్మము బాయవద్దుర బయలు బయలు యేకమయితె పరమపురుషుడు తానేరా ॥యో॥ ధీరుడగు చటికాని పురము దేవదేవుని రూపమిదేరా॥ కోరి వెలసిన జనులకెల్లా యిహపర సుఖంబు గలదురా ।యో॥

నామనామక్రియరాగము - చాపుతాళము.

సత్తుచిదానందయోగి చిత్తైంతా భద్రి చిన్మయ యోగి ॥స॥ చిత్తమనే పట్ణమందు చిన్మయుడనే రాజు రాజ్యముచేయుగాను బుద్ధియనే మంత్రితోను యెట్టిపురుషార్థమును తలపోయవలెను ॥స భూతిని పూసితెనేమి యిట్లు పూర్ధ్వపుండ్రముబెట్టిన పురుషార్థమేమి మూడుగుణంబులకామి యిట్లు మూర్ఖుడవైతేమి మునిసిద్దుడౌనా ॥స॥ ఒడలు నీళ్ళదడుపనేమి యిట్లు ఒడలు నీళ్ళదడిపి వూపిరి బిగబట్టనేమి ఒడలు ధరించితె నేమి యిట్లు జడలు ధరించితె జన్మపావనమా ॥స॥ భూమిలోపల నొక్కచెట్టు అది పుట్టినప్పటినుండి భోగాలపట్టు కామక్రోధంబునబుట్టు అది కాంక్షింప భవరోగములకాటపట్టు ॥స॥ తొమ్మిది తూటులబాన ఆదికల్మషంబుల కెల్లకాపైనగూనా నమ్మరాదురా గురునాన అది నాశంబు జెందును నానావిధానా ॥స॥ సతిపతులిద్దరుగూడి ప్రేమతో రతిసేయ శుక్లశోణితములుగూడి సుతుడాయె గర్భమువీడి దీన సుఖములేదురా దానివిడిచిపెట్టరా ॥స॥ తొమ్మిది వాకిళ్ళుమూసి దొంగలుండే చోటెల్ల శోధించి తుమ్మెదనాదము వినుచు తుర్యమైన సమాధిలో నిల్వవలెరా ॥స॥ ఆరుగురుని పట్టవలెరా పదియారుగురుని పట్టిబంధించ వలెరా వేరొక్కటని తెలియ

వలెరా తాను నెలవైనయాచోట తానిల్వవలెరా ॥స॥ తల్లిదండ్రు లెందరున్న యిట్లుతమ్ములు బావలు తగచుట్టుకొన్న యెల్ల బంధువు లెందరున్న తాను తర్లి పొయ్యేవేళ తనకెవ్వరిన్న ॥స॥

ముఖారిరాగము - చాపుతాళము.

ఎన్నిజన్మములెత్తి ఎన్నితపములు చేసి ఈజన్మమెత్తితివి మనసా ఎన్నివిధములనైన నీరూపమున గురుని యెడబాయకుండవే మనసా చదువులన్ని చదివి సన్యాసిమార్గమున సంచరించగ నేల మనసా చదువులో తత్వసారంబు తీసుకొని సందేహములు మానుమనసా ॥ఎన్ని॥ అక్షరంబులు నాల్గుకుక్షిలో నుంచుకొని అక్షరంబెరుగవేమనసా అక్షరంబుల గురుని క్షేత్రమున జేరి సాక్షివై యుండవే మనసా ॥ఎన్ని॥ ఒనరుగా భ్రూమధ్య వాసిగా జేరుకొని వాదములుమానవె మనసా ॥ఎన్ని॥ కలకాలమాత్మఖేచరి ముద్ర కీలను దెలిసి యుండుమనసా కీలుచదువులలోను కాఖాలు గుణియింప కరకంరుని జూచిమనసా ॥ఎన్ని॥ తల్లి గర్భమునందు తొల్లిచదివిన చదువు మరల చదువ వలెనీవుమనసా తల్లడము పడబోక తత్వాలు గుణియించి తత్వంబు తెలియవే మనసా ॥ఎ॥ ఎనిమిదిజగములను యెగతోలి వేగమున వేదములు బాడవేమనసా ఏమరక నెప్పుడు యరలవలు గుణియించి యెఱ్ఱి యేనుగు నెక్కుమనసా ॥ఎ॥ కొండలేడునుదాటి కండలీ యగ్రమున అండబాయకనుండుమనసా కొండలారాయడు కోర్కె లిచ్చెనంటెవుండి శ్రీగురు జేరుమనసా ॥ఎ॥

పున్నాగవరాళిరాగము - చాపుతాళము.

బయలే భావనసేయరా బ్రహ్మానంద బయలే బాయక వుండరా బయలే భావనసేయ బ్రహ్మనదంబాయె భయభక్తి

సద్గురుని పాదములేనమ్మి ॥బ॥ రెంటినిబిగబట్టరా బిగియబట్టి మింటమనసుబెట్టరా జంటరేకులమధ్యసారముగనుసట్టి ఘంటనాదము చెవి నంటికోరిక యేలరా ॥బ॥ గుండుమీదికి జేరరా మీదికి జేరి చండభానుని పేరరర సిండపున్నమనాడు పండువెన్నెలబైట అండబాయక సచ్చిదానందమును జెందరా ॥బ॥ సహజానందము చెందరా ఆనందమొంది సరసిజాక్షుని బొందరా మహిమతో యే ప్రొద్దుమా చినగోపాల విహితముతోడుత వెలయు తారకయోగిరా ॥బయ॥

ధన్యాసిరాగము - ఆదితాళము.

గురువుపదేశం బాయెగదా ఇకపురాకృతంబులులేవు గదా పరమయని వరామా లొసగుచు శ్రీరాముడు తనకరము నుంచెను ॥గు॥ పరాకువలదని చరాచలమునొక సరిగా గనుమని స్థిరము జేసెను ॥గు॥ అరటివంటి ఆరాటమదచియు విరాట్టు దెల్పె స్వరాట్టుడగుమన ॥గు॥ ధరను గుత్తికొండ పురాన వెలసి నరులబ్రోచెడు మురారి యగుశ్రీ ॥గురు॥

మాయామాళవిరాగము - చాపుతాళము.

ఇదిగోర గురుకీలకం జీవవినరా ఆల్లదిగోర యోగసాధనము ॥ఇ॥. ఇదిగోర శ్రీగురు పదద్వంద్వములు నీహృదయము లోపల వదలక దలచితె ॥ఇ॥ కొండమీద పెద్దగుండన్నదిరా గుండులోనసన్న గండియున్నదిరా ఆగండిలో నొకపండు పండియున్నదిరా ఆపండు అనుభవించితె ప్రజ్ఞానబ్రహ్మమురా ॥ఇ॥ ధాత్రిలోన నొక్కగ్రామమున్నదిర గాత్రమునకు చిన్మయ నేత్రమున్నదిరా నేత్రమందున గురుని సూత్రము దెలిసి పాత్రమై రిగితేను బ్రహ్మాస్మియవుర శర చూపులోను నీలరూపమున్నదిర రూపములో నొకదీపమున్నదిర దీపములోనున్న తేజస్సుగలిగితే

పాపము లఱగి తత్వమసియవుర ॥ఇ॥ అయిదైదుల యిర్వై అయిదయి యున్నదిర ఐదింటిమీదను ఆత్మయున్నదిర ఆఆత్మ ను సోధించి అమృతముసేవించి అనుభవమెరిగితె అయమాత్మ బ్రహ్మమిర ॥ఇ॥ గురువాక్యములునాల్గు గురుతెరుగ వలెరా గురుతెరిగినంతనే పరముతానౌరా పరశురాముని నరసింహయోగికి పరము బట్టబయలై యున్నదిర ॥ఇ॥

బేగడరాగము - త్రిపుటతాళము.

నిండుపున్నమనాడు పండువెన్నెలబైట నిండియున్నది యేమిర సద్గురుదేవా రెండు మూసియునే భూమండలమునజూడ దండిబాటయునుండుర సద్గురుదేవా ॥నిం॥ కొండతుమ్మెదలైదు రొదలు చేయుచున్నవి నడులవలననుండి సద్గురుదేవా ॥ని॥ చూపులో శివపురచూపుచూచినయపుడే దీపకాంతులు యేమిర సద్గురుదేవా ॥నిండు॥

కల్యాణిరాగము - త్రిపుటతాళము.

పొందుగను సమాధిలో బయలంది సుఖమునుజెందర ముందుగా గురుబోధచే ఆనందమున చెలువొందర ॥పొం॥ రెండు త్రోవలు మూసి వాయువు రేచకంబొనరింపర కుండలిని భేదించినంతట కుంభకంబొనరింపరా ॥పొ॥ మూటికవ్వల త్రికూట మధ్యను సూటిబెట్టుక జూడర సూటిగానచ్చోటనీవు పగటిచుక్కను గాంచర ॥పొ॥ ఆరుచక్రిములరసి సూక్ష్మద్వారమార్గము చేరర • చేరువగు పదియారింటను తగ పూరకంబొనరింపరా ॥పొ॥ మేలిమిగ శివపుర విహారుని మూలమిదియని తెలియర నీలతోయద మధ్యమందున నిజమునీవై వెలయరా ॥పొందు॥

కల్యాణిరాగము - త్రిపుటతాళము.

చేరెడు నీళ్ళకు భూమెల్ల దడిసెను తెలుసుకోరె యిరవుగ

కాలజ్ఞానతత్త్వములు.

జనులకు యనుపమంబపమాయె తెలుసుకోరె చింతమానుమీద చేమంతి పువ్వుపూనె తెలుసుకోరె దానిచెంతనున్నకోతి పులి పిల్లనీనెను తెలుసుకోరె ॥చే॥ మూడుమూలల పెట్టెమూసతీసే నేర్పు తెలుసుకోరె ఆమూత దీసితె పెద్దభూతము కనపడును తెలుసుకోరె ॥చే॥ అంబుల పొదిలోను కొమ్మటేనుగుబుట్టె తె లుసుకోరె ఆకొమ్మటేనుగుమీద కురుచబాలుడుపుట్టె తెలుసు కోరె ॥చే॥ అమ్మమ్మయొకకప్ప అయిదు పాములు మ్రింగె తెలుసు కోరె దాని ఒడినిండ నిప్పులు వసంతమాడెను తెలుసు కోరె ॥చే॥ గుడిమీద నొకకుక్క కూతలు బెట్టెను తెలుసుకో రె దానిమెడనుండె ఘంటలు మ్రోతలు మోసెను తెలుసుకోరె ॥చే॥ తెలియనివారికి యేడాది గడువిస్తి తెలుసుకోరె దీనిఅన్వ యంబు దూరీ ఆదికేశవులెరుగు తెలుసుకోరె ॥చే॥

మధ్యమావతిరాగము - చాపుతాళము.

ఉన్నాడమ్మా చిన్మయ ప్రభువు వున్నాడమ్మా వున్నాడు నిజముగ నుపము తెలిసిజూడ కన్నచోటనే ముక్తికాంతతొ వెలు గుచు ఎనుబదినాలుగు లక్షల జీవరాసులయందు నాటకధారుడై నటన సల్పెడు ప్రభువు శుద్ధసింహాసన మధ్య నేత్రర్లక్ష్యము ద్ర ద్వీదళ పద్మము మధ్య దివ్యమైవెలుగుచు ॥ఉ॥ చూపరూపు నంటి చూటచూడగనింత చూపు చూచెడిచోట చోద్యమై వె లుగుచు ॥ఉ॥ ఆరుచక్రములపై ఆగ్నేయమందున్న మేరుశిఖర మునందు తాండవకృష్ణుడు ॥ఉ॥ మూడుమూర్తులకాది మూల మైన వీరాస్వామిచే యుపదేశమందినవారికి ॥ఉ॥

కళ్యాణిరాగము - చాపుతాళము.

మొదలుమీదుగ తలలు క్రిందుగ మొలచియున్నది

కాలజ్ఞానతత్వములు.

వృక్షము మోదమలరగ మింటిమీదను మదగజము విహరించెగ చిదిమిపట్టిన బంటుకై వడిచీమయేనుగు మ్రింగెరా సదయుడా మళయాళి వీరరాఘవ సార్వభౌమ దయానిధే ॥మొ॥ చింతబుట్టిన రాతిమీదను చింతమానొకటాయెరా అంతలోనె దానిలోను చేమంతి పూవులు పూసెరా పంతమాడుచు కప్ప యొక్కటి పాములై దిటి మ్రింగెరా వింతగాను నిజము మళయాళి వీరరాఘవ దయానిధే ॥మొ॥ విఱ్ఱివీగుచు కేకవేయుచు యీగ మంచమ్ము మింగెరా గొఱ్ఱె యొక్కటి యైదు పులులను గొట్టి నెత్తురు త్రాగెరా చిఱ్ఱిచెట్టున జాజిపూవులు శ్రీకరంబుగ పూసెరా మఱ్ఱిపై కదళీఫలంబులు మళయాళి రామదయానిధే ॥మొ॥ కొంచెమౌ నొకగృహములోపల కోటిసింహము లుండెరా అంచితముగా నన్నిటిని యొకసామజము వధియించెరా పంచవన్నె చిలుకలై దొక పర్వతమును భక్షించెర మంచితత్వజ్ఞాన మిది మళయాళి రామదయానిధే ॥మొ॥ ఒంటిపాటున రెండుకోతులు జంటపిల్లలు నీనెరా కంటివని యొక కుక్కకడుపున కామధేనువు పుట్టెరా వింటివనియొకమకరినవ్వుచు వీధిసరువులుబారెర జంటనీతెలియంగ మంగుళూరి సార్వభౌమదయానిదే॥ మొ॥మానసంబునమనుజుడొక్కడు మానునములుచుండెర కానికాసిమ్మనుచు దోమలొకనకగిరిగదలించెర పేనుయొకయోజనముపుట్టెను గరికపిపులి మోసెర దీనజనమందార మళయాళిదివ్యరామదయానిధె। మొ। కన్నుగానక చేపయొకటి కార్ముకంబున నడిచెర మిన్నునేలనియనక పిసరి మ్రింగిగంతు వేసెర చిన్నబాలుడు సర్పవాహ్యుడు దీర్చియాకొనిపోసెరా అన్నరో యన్నమూర్తి మళయాళి దివ్యరామదయానిధే॥ మొ॥ పువ్వుమీద మహానుభావుడు విజయుకవి యమరేంద్రుండు

వరుసతోదీని తెలిసినవారె యష్టావధానులు నిరుపమాంబుధి చంద్రకళలూరి వీరరాఘవ దయానిదే॥ మొదలుమీదుగ॥

ముఖారిరాగము - చాపుతాళము.

ఊదుచు కొలిమితిత్తుల సమరసము తెలియవలెరా వాద బేదములణచి యాత్మలో శోధింపగవలెరా ఒకటి మొదలు వృక్షము లెక్కకు మిక్కిలు కొమ్మలురా ఎక్కిచూచితె యెంతో హెడుగా కాశమంటినదిరా చొక్కమైనపండొక్క కొమ్మను చేతికి చిక్కదురా ఒప్పుగ తెలిసినవారికి పడుయెద్దనే యున్నదిరా ॥ఊ॥ రెండుత్రోవలు కూడిన చోటు రేవు యొక్కపేరా వెండిరేకుల పద్మములోపల అఖండతేజమురా వుండజూచుకొని వునికి తెలుసుకొని యెక్కబెట్టవలెరా పండువెన్నెలనగాయేడు కొండలకేగునుర ॥ఊదు॥ మూడుయొకటిగా జేసేటందుకు మూలంబిదిగోర కూడకటను అందు యెరుకనె తాడొకటున్నదిరా మూడురేవులు కూడినచోట ముదితయున్నదిర షోడకతొ సతిపతి రమియించె మేడొకటున్నదిరా ॥ఊ॥ నాలుగుపదముల నాణ్యము తెలిసే నమ్మికయున్నదిరా నాలుగారు తలలో యిరువైనాలుగు యొకపేర మూలంబదిగొ సాంఖ్యతారకా మనస్క భావముర వాలాయము శోధించి చూడక వశము గాదు గదరా ॥ఊ॥ పంచభూతములు పంచవికారము పదిలపరచవలెరా మించిన దురితము లార్చి మొదటికి త్రుంచివేయవలెర పంచాక్షరములు భావములోపల పఠియింపగవలెరా పొంచి మహమ్మదుసేన్ గురుని పాదము గనవలెరా ॥ఊదుచు॥

వాదనామక్రియరాగము - అటతాళము.

కారణగురువెదుక తిరుగ జన్మములేదు గురు కరుణబడయ

[12] కాంజ్ఞానతత్త్వములు.

చిలుకా గురుకరుణ బడసితేయది మహామధురమై రమ్యమై యుండునే చిలుకా మనసాటివారెల్ల మనలచూడగలేక మట్టిపాలై నారె చిలుకా మనము ఆటలుమాని మనము సద్గురు వెదకి పరమాత్మ తెలియవే చిలుకా ॥కా॥ కాలయముడు మనకు పొరుగింటివాడనుచు కలకాలము దెలియు చిలుకా కలకాలము దెలిసిన కళల నంటిగురుని కంటినడుమను జూడు చిలుకా ॥కా॥ ఫాలలోచనుడందు లీనుడై యున్నాడు నిజమని నమ్మవే చిలుకా మూలకోనలోని మహమ్మాయియున్నది అదితెలియవేనీవు చిలుకా ॥కా॥ రెండునొక్కటిచేసి రేచించి హంసను దండిగా గురిగనవే చిలుకా దండిగా సద్గురుడు కుండలిపైనున్నాడు పండువెన్నెల నడుమ చిలుకా ఆలుబిడ్డల విడిచి యాకాశతీతుని యచ్చోట చూడవే చిలుకా ॥కా॥ వదలకను గురుసేవ పదిలముగ జేసితే అది నీకు తెలియునే చిలుకా అదినీకు తెలిసితే మదియాత్మ గురుని ఆది పురుషుని గలయు మనసా గర్వపడకను నీవు నిర్మాణ పురమందున సర్వేశ్వరునిచూడు చిలుకా మనరామబ్రహ్మము గురుడు రమ్యమైయున్నాడు అతని తెలియవే రామచిలుకా ।కార॥

సావేరిరాగము - ఏకతాళము.

భాంచేతు నేనెంతో చెప్పిన చంచలముడుగవు ఛీ తూ మనసా మంచిగురుని సేవించిదావుయిత సందుతెలిసి భజియించవెదుత్తెరి మనసా ॥భా॥ పొంచిపొంచి బహుమంచి గురుని గృహము పంచచేరవేటదవా దుత్తెరిభాంచే ॥భాం॥ బొమ్మలాటంటను తెలియక తంటలు జేసేతుంటవు దుత్తెరిమనసా ॥భా॥ పట్టుగ నున్నపుగుంట రాఘవులపట్టువిడువకవే ఛీఛీలుచ్ఛా ।భాంచేతు॥

కా ల జ్ఞా న త త్త్వ ము లు.

యమునాకల్యాణి - రాగము - ఆదితాళము

ఊరికిపోవలెరా పరబయలూరికి పోవలెరా ఊరికిపోవ లెరా దారితెలుసుకొని మేరుశిఖరమున వెలిగేటితావుకు ॥ఊ॥ యేడుకొండలెక్కి నడుమన మూడుయేర్లుధాటి, వేడుకకనుగొని గూడిన నడులను కూరిమితో నాగ్గురునివిడిచి ॥ఊ॥ సన్నదిడ్డిదూరి పున్నమవెన్నెలబయలులలో, కన్నవారినికనుగొని పోవలెతిన్నగ సన్నపుదారి తెలుసుకొని॥ఊ॥ కంటి లో వెదకినను కానకమింటిలో వెదకినను, కంటికిమింటికి రెండికినడుమనుయొంటిగ చీకటి యింటిలోకనుగొవి॥ఊ॥ జోడుపాములుండు చూడగపరుగులెత్తియాడు, కోడెగాడు మణిమంత్రముగ్రోలుచునాడుచు కన్నులజాడలు కనుగొవి॥ఊ॥ పంచకోశములను తనలో నెంచిచూడగాను, సంచితమిది శ్రీవేంకటగురుకృప తెలుసుకపోరా హంసనుగూడి॥

పున్నాగవరాళి రాగము - చాపుతాళము

ఎక్కడాతిరిగినలేదురా జీవన్ముక్తి తనలో తన్మయమంది చూడరా యెక్కడతిరిగిన లేదుతనలోతాను మనసుచెదరక, దిఃకరించిచూపులోపల మక్కువతో మనసునిలుపక ॥ఎ॥ ఆరు మూడు యేడు తొమ్మిది యెనిమిది పండ్రెండునాలుగుకమలముల మధ్యమందు గురునికంటిబొమ్మను కలసికూడుక ॥ఎ॥ పదియు యిరువదియైదు ముప్పైయారు తత్వజ్ఞానమంకమలముల మధ్యను గురుతుజేర్చి కంటిబొమ్మను కెలసి జూడ ॥ఎ॥ పూరివాకిట కూత లాయె వినగ వినగ వింతలాయె దాసుడేని వాసుడాయె బాలకృష్ణ లీలలాయె ॥ఎక్కడా॥

కాలజ్ఞానతత్త్వములు.

తోడిరాగము - ఆదితాళము.

కొలువై యున్నాడే సద్గురుమూర్తి కొలువై యున్నాడే కొలువై యున్నాడు కోటిసూర్యులకాంతి మేలైన భ్రూమధ్య మే డలోపలతాను ॥కొ॥ లలనరో వినవే సద్గురుమూర్తి అంగన వినవే ముల్లోకములకాది ముక్తికారణమతడు పల్లవపాణిరో యుల్లములోనిపుడు ॥కొ॥ ఉన్నతముగ చిత్కళలతో చెన్నుమీరగను మన్ననతో గురు మార్గము దెలిసితె సన్నుతాంగినీలో స్వామిసద్గురు మూర్తి ॥కొ॥ మట్టుమీరగాను కుండలియనె పెట్టియలోన గట్టుమీదనెపుడు ఘనతేజలింగమై కాంతి ప్రకాశించు కలిచే చిత్కళలతో ॥కొ॥ యెరుకలోపలను మరుపులేని యెరుక తానగును యెరుకె పరమశివుడని యెరిగిన శివయోగి రుద్రభావము లోనె బాయక సద్గురుడు ॥కొ॥

కాఫిరాగము - ఆటతాళము

సోహం సోహంహంసోహం సోహం సోహమనరా సతతం హంసోహమనరాసతతం॥ భూషణ మేలరా భూషణులకును నీమదిలోనె రోష రోషపడకురాసతతం ॥సో॥ మానక షడ్వర్గములను ఖండించి మాయలో మాయలో మాయగనరాసతతం ॥సో॥ పొందుగ భ్రూమధ్య మందిరమందునవాదిలోతుగదరా దానిలోతుగనరా సతతం ॥సో॥ కలగనిమేల్కొనిలో నిదానించి వెలుగులో వెలుగు వెలుగుగనరా సతతం ॥సో॥ అంబరవీధినియాడుచు పాడుచుచూచుచునిరాలంబముక్తికాంతనుముక్తినిగనరాసతతం ॥సో॥ అరయగ శ్రీతరిగొండ వరహరి శంకరా బాయ్యడే యాచార్యుల గనరా సతతం ॥సోహం॥

మాయామాళవిరాగము - ఏకతాళము.

శివుడంటెనేమి కేశవుడంటెనేమి శివకేశవుల చిత్తస్థిర బేధమేమి ॥శి॥ రతిరాజు భ్రమలచే రట్టయ్యేదేమి మతిమంతులైతె యీ మతబేధమేమి ॥శి॥ మంచువంటిది ధేహమని యెంచలేరు మించుబోణులగూడి విఱ్రవీగేరు ॥శి॥ మంచిది కానిది మది నెంచలేరు పంచేంద్రియములబడి పొరలేరు ॥శి॥ అమహా దేవుడే అచ్యుతుడాయె శ్రీ మహావిష్ణువే శివరూపమాయె ఈ మహాసత్యార్థమిది నిత్యమాయె ధాముడే నరసింహధాముడు తానాయె॥శి॥ శమశము బోదాయె తాల్మిలేదాయె తమగతిగానకతహతహలాయెస్వామి శ్రీతరిగొండనరహరియాయె నామాద్రివాసుడే శివశంభుడాయె

ఆనందభైరవిరాగము - అటతాళము,

జ్యోతి వెలుగుచున్నదమ్మా దానిలోతు తెలియరాదె కొమ్మా పాతాళగగన కళాతీతమై సర్వభూతములందు ప్రఖ్యాతిగ పరమాత్మ ॥జ్యో॥ యెవరిచే చిక్కదోయమ్మా దానివిధమిట్టిదని చెప్పరాకుగదమ్మా శివకేళిలోగూడి సిద్ధేంద్ర భావమైచు నక్రౌమమున చాల బుధులందున యాత్మ ॥జ్యో॥ మాయలో మాయమయినదమ్మ దాని మహిమ తెలియగూడదమ్మ మాయకులోగాను మాయకు వెలిగాను రేయుబగలు నొక్కరీతిగ పరమాత్మ ॥జో నానారూపము లయినదమ్మ తిరిగి తాను తానై యున్నదమ్మ పూని త్రికూటమున నిత్యానంద జ్ఞానములో నిదానముగ నాత్మ ॥జ్యో॥ కనకమై యున్న దమ్మ తిరిగి కనవచ్చు కనరావోయమ్మ ఫణితోడ గూడి పగలురేయొక రీతి తనువులోపల

కా ల జ్ఞా న త త్త్వ ము లు.

నీల తామర రసము నందు ॥జ్యో॥ యెఱుకాలో యెరుకైనదమ్మ దాని మర్మమెరిగితె సాక్షియైయున్నదమ్మ పరమాణువుగా విశ్వ పరిపూర్ణముగా నాత్మ గురు చంద్రుడగు శ్రీ తరికొండ నరహరి రూపమున ॥జ్యో॥

నాదనామక్రియరాగము - చాపుతాళము

బ్రహ్మమేదో దెలుపరయ్యా బ్రాహ్మణులార పరబ్రహ్మమేదో తెలుపరయ్య బ్రాహ్మణులారా బ్రహ్మమేదో దెలుప రయ్యా భ్రాంతిలేక జీవునకు కర్మమోక్షరహితమైన గతికి పొయ్యేటందుకు బ్రహ్మ నిర్మలాంతః కరుణలగుచు నిత్యం ఏకాక్షరం పర బ్రహ్మం సత్యంబను శృతి మీరెరిగి నందుకు బ్రహ్మ॥ బ్రాహ్మణ కర్మములచు జేసికొనుచు గాయత్రి మంత్రము చదివి బ్రహ్మసూత్రమను నిష్ట బ్రహ్మాదిపతి బ్రాహ్మణో మమ దేవతాయను భావమెరిగినందుకు ॥బ్రహ్మ॥ రేపుమాపు సంధ్య వార్చి రేచించి ఓంకారమందు ఆపోజ్యోతి హం సోహం స్వాహేతి యని మీరెరిగినందుకు ॥బ॥ యజ్ఞ క్రతువులనుచు మీరు యాగము యోగములుచేసి భర్గోదేవశ్య ధీమహి పవిత్రుర్భవతి భావంబెరిగినందుకు ॥బ్ర॥ ప్రాణాపాన వ్యానోదాన సమానములను గూర్చి ప్రణవదానుకై వేదాంతం సోమపానం యజ్ఞస్వరంయని మీరెరింగినందుకు ॥బ్ర॥ ప్రొద్దెరిగి ప్రొద్దునలేచి ప్రొద్దుచెప్పెడి పంచాంగము సద్దులందు ఓనమోస్తు ప్రజాపతిం ధ్యాయే యని మీరెరింగినందుకు ॥బ్ర॥

ఇందు లేదురా తరిగొండ భ్రమరాంబ పూర్ణకుండలి ప్రణవ మహాత్మ్యంబు బ్రహ్మణ్య మిదియని వారెరిగినందుకు ।బ్ర॥

నాదనామక్రియరాగము - ఆటతాళము.

జీవానీవునినుగానలేవా నిన్నుభావించి చూచితె బ్రహ్మంబు గాదా ॥జీ॥ పరగమేడిపండులోన తరచుగ పురుగులు తొలిగేటి పండు తెరచాటు మాంసపుదిండు దీనితెగగెల్ల చక్కగా తెలిసిన పండు ॥జీ॥ మసుకొని తొమ్మిదితూట్లు ఈతనువు కారణమని తగనమ్మెదెట్లు గనుగొని దీనిలో గుట్టు చాల పనిబూని వినబోతె బహు సిగ్గుబాట్లు ॥జీ॥ బలురోగముల కిదిబాట దీని వలపు సొలవులెల్ల వడగండ్లమూట నరయ స్వప్నప్రాయమకట నీవు తెలిసితే తొలిసేవ నీకిదే బాట ।జీ॥ పరమ దేహామమంటిపాలు యీ వికట సంసారము విడిచితే మేలుసకల భోగములింకచాలు శ్రీయకలంక తరిగొండ హరిమమ్మేలు ॥జీవా॥

కాలజ్ఞానతత్వములు - సంపూర్ణము.

శ్రీ [illegible] ప్రింటింగ్ ప్రెస్ కడప C 26 కా 5000 తే 16-9-46